RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు

అభిషేక్ మను సింఘ్వికి అందుకే రాజ్యసభ పదవి

కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడిందన్నారు.



2లో



2లో

ఎపిలో హెచ్‌సిఎల్

## భారీ విస్తరణ

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :335 | బుధవారం 21 ఆగష్టు 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



సచివాలయ ఆవరణలో

# తెలంగాణ తల్లి విగ్రహం

- మరోమారు స్థల పరిశీలనచేసిన సీఎం రేవంత్
- అలయ్‌భలయ్‌కు సిఎంను ఆహ్వానించిన దత్తన్న
- తెలంగాణ తల్లి విగ్రహం అక్కడే ఏర్పాటు
- డిసెంబరు 9న ప్రతిష్ఠాపన
- రాజీవ్ ముందుచూపుతోనే దేశ ఆర్థిక పురోగతి
- ఆయన విగ్రహం పెడతామంటే విమర్శలా?
- భారాసకు మళ్లీ అధికారం కల్ల..
- మాజీ ప్రధాని జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి



2లో

డా.బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

## మరో రేప్, హత్య జరగనిదే..

# మేలుకోమా?



" ఎఫ్ఐఆర్ నమోదులో ఎందుకంత ఆలస్యం? యావత్తు దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆవేదన వ్యక్తంచేసింది. ఆర్.జి.కార్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటనను అత్యంత పాశవికం, భయంకరమైనదిగా పేర్కొంది. "

- వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనపై బెంగాల్ ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీంకోర్టు
- పోలీసులు, కళాశాల ప్రిన్సిపల్ తీరుపైనా ఆగ్రహం
- పని ప్రదేశాల్లో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది రక్షణపై జాతీయ కార్యదళం ఏర్పాటు
- సభ్యుల్లో హైదరాబాద్ వైద్య ప్రముఖులు డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి, ఎయిమ్స్ డైరెక్టర్ శ్రీనివాస్




**దిల్లీ,మనసాక్షి:** కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనంయావత్తు దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆవేదన వ్యక్తంచేసింది. ఆర్.జి.కార్ వైద్య కళాశాల, ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటనను అత్యంత పాశవికం, భయంకరమైనదిగా పేర్కొంది. ఈ కేసులో ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంలో జరిగిన అసాధారణ జాప్యంపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తప్పుబట్టింది. నేర స్థలం సంరక్షణలో వైఫల్యానికి పోలీసులను నిలదీసింది. వైద్య కళాశాల ప్రిన్సిపల్ వ్యవహరించిన తీరుపై మండిపడింది. వైద్య సేవల రంగంలో పనిచేస్తున్న మహిళలు, యువ వైద్యులు, సిబ్బంది భద్రత విషయంలో సంస్థాగత లోపాలున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేసింది. వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనను మంగళవారం సుమోటోగా విచారణకు చేపట్టింది. ఈ నెల 22లోపు కేసుకు సంబంధించిన పూర్తి నివేదిక సమర్పించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఆసుపత్రిపై అల్లరి మూక దాడిని నివారించడంలో ప్రభుత్వ, పోలీసుల వైఫల్యాన్ని ప్రశ్నించడంతో పాటు నిందితులపై ఏం చర్యలు తీసుకున్నారో నివేదించాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర సభ్యులుగా

మిగతా 2లో

## సుప్రీంకోర్టు ధర్మాసనం

### ఆసుపత్రుల్లో సందర్శకుల సంఖ్యపై పరిమితి విధించండి

### వైద్యుల భద్రతపై సుప్రీంకోర్టు కీలక సూచనలు

**దిల్లీ,మనసాక్షి:** కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచార ఘటన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు వైద్య సిబ్బంది భద్రత విషయమై ఆసుపత్రులు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిపాదించింది. ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు అందించే గదుల వద్ద అదనపు భద్రతా ఏర్పాట్లు అవసరం కావొచ్చు. ఆసుపత్రుల్లోకి ప్రమాదకర వస్తువులు రాకుండా బ్యాగేజీ తనిఖీ చేయాలి. పేషెంట్లు కాకుండా..లోపలికి వచ్చే సందర్శకుల సంఖ్యపై పరిమితి ఉండాలి. రద్దీని నిర్వహించడానికి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలి. వైద్యులు, నర్సులకు విశ్రాంతి గదుల వసతి కల్పించాలి. మహిళలు, పురుషులకు వేర్వేరుగా గదులు ఉండాలి. బయోమెట్రిక్, ముఖ గుర్తింపు పరికరాలను బిగించాలి. ఆసుపత్రి ప్రాంగణంలోని అన్ని ప్రాంతాల్లో సరిపడా వెలుతురు ఉండాలి. సీసీ కెమేరాలను అమర్చాలి. రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజామున ఆరు గంటల మధ్యలో రవాణా సదుపాయం కల్పించాలి. బాధ, సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్క్‌షాపులను నిర్వహించాలి. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి ప్రతి మూడు నెలలకొకసారి తనిఖీ చేపట్టాలి. మహిళా ఉద్యోగులందరికీ సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించాలన్న నిబంధన వైద్య సంస్థలకూ వర్తిస్తుంది కాబట్టి..అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలి.

వైద్య నిపుణులకు అత్యవసర పరిస్థితుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచాలి.



2లో

# దంచికొట్టిన వాన

- రోడ్లన్నీ జలమయం కావడంతో ఇక్కట్లు
- స్కూళ్లకు సెలవు ప్రకటించిన అధికారులు
- పార్సీగుట్టలో వరదకు ఓ వ్యక్తి గల్లంతు
- బయటకు రావద్దన నగరవాసులకు హెచ్చరిక



2లో

హరీష్ రావు రాజీనామా

## చేయాల్సిందే

రుణమాఫీ చేసినందున సవాల్‌కు నిలబడాలి

మాజీ ఎమ్మెల్యే మైనంపాటు సవాల్

## తెలంగాణలో ఆరుగురు ఐఎఎస్‌ల బదిలీ

కొందరికి అదనపు బాధ్యతలు అప్పగింత

జిహెచ్‌ఎంసి పూర్తి కమిషనర్‌గా ఆమ్రపాలి

2లో





2లో

హైడ్రాలో అధికారులపై

## చర్యలు తీసుకోరా?

సామాన్యులనే బలిపశువులను చేస్తే సహించం

అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతాం

కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హెచ్చరిక



2లో

## రుణమాఫీలో ఆలస్యం సరికాదు

వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నముక

ప్రభుత్వ ఆశయం మేరకు బ్యాంకర్లు సహకరించాలి

బ్యాంకర్ల సమావేశంలో

డిప్యూటి సిఎం భట్టి సూచనలు



## కవిత బెయిల్‌పై 27న విచారణ

## 22న సమాధానం ఇస్తామన్న ఇడి

**న్యూఢిల్లీ,మనసాక్షి:** ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 22లోగా సమాధానం ఇస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మంగళవార సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఈడీ, సీబీఐ తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనానికి తెలిపారు. ఈడీ కౌంటర్ అఫిడవిట్ సిద్ధమవుతోందని, 22లోగా దాఖలు చేస్తామని రాజు తెలిపారు. ఈ మేరకు కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 12న సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థల సమాధానం కోరింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ, ఈడీ వేర్వేరుగా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

# హరీష్ రావు రాజీనామా చేయాల్సిందే

సిద్ధిపేట: ఎమ్మెల్యే హరీష్ రావుకి మైనంపల్లి హనుమంతరావు సవాల్ విసిరారు. రుణమాఫీ చేసినందుకు హరీష్‌రావు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో ఇద్దరం నిలబడదామని, మళ్లీ హరీష్ రావు గెలిస్తే నేను ఎన్నికల్లో పోటీ చేయనని ఆయన అన్నారు. సిద్దిపేటలో రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీకి రావాలి మైనంపల్లి హనుమంత రావు డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటాపోటీ వాతావరణం నెలకొంది. బీఆరెస్ రుణమాఫీ సమస్యపై సమావేశం నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ సంబర సభను నిర్వహించింది. కాంగ్రెస్ సభకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా ఆగస్టు 15తేదీ నాటికి రుణమాఫీ చేశారని, హరీష్ రావు చేసిన సవాల్ మేరకు ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేట ఉప ఎన్నికల్లో ఇద్దరం పోటీ చేద్దామని, మళ్లీ హరీష్ రావు గెలిస్తే నేను భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయబోనని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నా సవాల్‌కు హరీష్ రావు ముందుకు రావాలని ఆయన అన్నారు. నీకు మైనంపల్లి పీడ పోవాలంటే రాజీనామా చేసి నాతో ఎన్నికల్లో తలపడాలని ఆయన అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మైనంపల్లి లేదా హరీష్ రావు ఒక్కరే ఉండాలన్నారు.

# మరో రేప్, హత్య జరగనిదే.. మేలుకోమా?

ఉన్న ధర్మాసనం ఆదేశించింది. బాధితురాలి పేరు, ఫొటో, మృతదేహం వీడియో దృశ్యాలు మీడియాలో రావడంపై ఆవేదన వ్యక్తం చేసింది.

**విధుల్లోకి రావాలని వైద్యులకు సూచన**

హత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనకు దిగిన వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలని సుప్రీంకోర్టు ధర్మాసనం కోరింది. ఆసుపత్రుల్లో భద్రతపై గట్టి చర్యలు తీసుకుంటామని, తమను విశ్వసించమని విజ్ఞప్తి చేసింది. కోల్‌కతాలోని ఆర్.జి.కార్ ఆసుపత్రి వద్ద సీఐఎస్‌ఎఫ్ బలగాలతో భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హత్యాచార ఘటనను నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళనకు దిగిన వారిపట్ల బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ధర్మాసనం తప్పుబట్టింది. తదుపరి విచారణను 22వ తేదీకి వాయిదా వేసింది.

**కార్యదళం ఏర్పాటు**

'ప్రస్తుతం ఉన్న చట్టాలు వైద్యులు, వైద్య రంగంలోని ఉద్యోగులకు భద్రత వాతావరణాన్ని కల్పించడం లేదు. వైద్యుల భద్రత కోసం జాతీయ కార్యదళం (నేషనల్ టాస్క్‌ఫోర్స్-ఎన్టీఎఫ్) ఏర్పాటు చేస్తున్నాం' అని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తెలిపారు. పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం జాతీయ నిబంధనలను రూపొందించడానికి ఎన్టీఎఫ్ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు వెలువరించారు. సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్తీ సరీన్ నేతృత్వం వహించే ఈ కార్యదళంలో ప్రముఖ వైద్యులు, నిపుణులు



సభ్యులుగా ఉంటారు. అన్ని ఆస్పత్రుల్లో సురక్షిత పరిస్థితులను కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై మూడు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఎన్టీఎఫ్‌ను ధర్మాసనం ఆదేశించింది.

**సభ్యులు వీరే...**

సుప్రీంకోర్టు నియమించిన జాతీయ కార్యదళంలో ఇద్దరు హైదరాబాద్ ప్రముఖులున్నారు. ఒకరు ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి కాగా మరొకరు ఢిల్లీ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్. వీరితో పాటు డా.ప్రతిమా మూర్తి(బెంగళూరు), డా.గోవర్ధన్ దత్, డా.సౌమిత్ర రావత్, ప్రొఫెసర్ అనితా సక్సేనా(ఎయిమ్స్), ప్రొఫెసర్ పల్లవి సప్లే (ముంబయి), డా.పద్మ శ్రీవాస్తవ (ఎయిమ్స్) ఎన్టీఎఫ్ సభ్యులుగా నియమితులయ్యారు. కేంద్ర కేబినెట్ కార్యదర్శి, హోం శాఖ కార్యదర్శి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, జాతీయ ఆరోగ్య కమిషన్ ఛైర్‌పర్సన్, జాతీయ పరీక్షా మండలి అధ్యక్షుడు సభ్యులుగా ఉంటారు.

**అంత ఘోరాన్ని ఆత్మహత్య అని ఎలా చెప్పారు?**

హత్యాచార ఘటనను తెల్లవారు జామున గుర్తించినట్లు తెలుస్తోంది. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్ దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అంత ఘోరం జరిగితే ఆత్మహత్య అని ఎలా చెప్పారు? అతని ప్రవర్తనపై అనుమానాలున్నప్పుడు.. వెంటనే మరో కళాశాలకు ఎలా బదిలీ చేశారు? ఎఫ్ఐఆర్ నమోదూ ఆలస్యమైంది. మధ్యాహ్నం 1.45 నుంచి 4 గంటల మధ్య శవ పరీక్ష పూర్తయ్యింది. మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన 3 గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి వచ్చింది? ఆసుపత్రి అధికారులు, కోల్‌కతా పోలీసులు అప్పటివరకు ఏం చేస్తున్నారు? మృతదేహాన్ని చూపించేందుకు తల్లిదండ్రులను గంటల పాటు వేచిచూసేలా ఎందుకు చేశారు? కేసు దర్యాప్తు స్థాయీ నివేదికను ఈ నెల 22లోపుసమర్పించాలి.

# దంచికొట్టిన వాన

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షం దంచికొట్టింది. మంగళవారం వేకువజాము నుంచి కుండపోతగా వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్నట్లుగా పలు ప్రాంతాల్లో వర్షం కుమ్మరించింది. దీంతో హైదరాబాద్‌లో రహదారులన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. పార్సిగుట్ట, సనత్‌నగర్‌లో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వర్షపు నీటిలో కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లో మరో రెండు గంటలపాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ వెల్లడించింది. నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. భారీ వర్షం కారణంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల డీఈవోలు ఆదేశాలు జారీచేశారు. కాగా, పంజాగుట్టలోని అపార్టుమెంట్ సుఖ్ నివాస్ అపార్టుమెంటు వద్ద పిడుగుపడింది. షెడ్డుపై పిడుగు పడి కారు ధ్వంసమయింది. దీంతోపాటు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బంది అప్రమత్తమ య్యారు. ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. తెల్లవారు జాము నుంచి హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టడంతో దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పార్సిగుట్టలో వర్షపు నీటిలో గుర్తుతెలియని వ్యక్తి గల్లంతయ్యాడు.

# హైడ్రాలో అధికారులపై చర్యలు తీసుకోరా

**హైదరాబాద్:** హైడ్రా ఆలోచన బాగున్నా.. ఆచరణలో అది సాధ్యం కావడం లేదని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. హైడ్రా వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోకుండా సామాన్యులపై పడడం సరికాదన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రాతో మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతామని మెచ్చరించారు. భూమి కొనుగోలు చేసినప్పుడు చాలా మందికి అది ఏ పరిధిలోనిది అనేది తెలియదు. హెచ్ఎండీఏ పరిధిలో భూమి ఉందా? అనుమతులున్నాయా? లోన్ వస్తుందా? అనేది మాత్రమే ప్రజలు చూస్తారు. రియల్టర్లకు అనుమతులు ఎవరిచ్చారు?లేఔట్ వేసేందుకు పర్మిషన్లు ఇచ్చిందెవరు? ప్రభుత్వ అనుమతులతోనే ప్రజలు గతంలో భూములు, ప్లాట్లు కొన్నారు. బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూములని తెలియకుండా, ప్రభుత్వ అనుమతులు లేకుండానే రియల్టర్ల చేతుల్లోకి వెళ్లాయా? ప్రభుత్వానికి తెలియకుండానే ఎఫ్‌టీఎల్ ప్రకారం డాక్యుమెంట్లు ఎలా తయారయ్యాయి? అనుమతి లేకుండానే లేఔట్లు ఎలా అయ్యాయి?ఇళ్ల నిర్మాణంతో పాటు ప్లాట్లు ఎలా అమ్ముడయ్యాయి? దానికి బాధ్యులెవరు? అనుమతి ఇచ్చిన జీహెచ్ఎంసీది తప్పా? కమిషనర్లది తప్పా?బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూములని తెలిసి అనుమతులు ఎలా ఇచ్చారన్నది తెలపాలని అన్నారు. బాధ్యులైన అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చెప్పాలి. చెరువులు, బఫర్ జోన్లు, శిఖం భూములంటూ ఏ ప్రాతిపదికన ఇళ్లు కూలుస్తున్నారు? గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలేసి.. సామాన్యులపై పడటం ప్రజాపాలన అవుతుందా?ఇష్టారీతిన డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్నా.. ప్రజల తలరాతలు మారడం లేదు. హైడ్రా కొత్తగా సాధించిందేమీ లేదు.. సామాన్యుల బతుకులు కూల్చడం తప్ప. హైడ్రాపై మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతాం అని వెంకటరమణారెడ్డి అన్నారు.

# తెలంగాణలో ఆరుగురు ఐఎఎస్‌ల బదిలీ

**హైదరాబాద్:** తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు కొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది. హెచ్ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమ్రపాలిని ప్రభుత్వం రిలీవ్ చేసింది. మూసీ అభివృద్ధి కార్పోరేషన్ ఎండీగా దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాస్తవ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చహత్ బాజ్‌పాయ్, హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి మయాంక్ మిత్తల్‌ను బదిలీ చేసింది.

# ఎపిలో హెచ్‌సిఎల్ భారీ విస్తరణ

అమరావతి: ఏపీలో తన కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు హెచ్‌సీఎల్ సన్నాహాలు చేస్తోంది. ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన హెచ్‌సీఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, అసోసియేట్ వైఎస్ ప్రెసిడెంట్ శివప్రసాద్‌లు మరో 15వేల ఉద్యోగాల కల్పనకు సుముఖత వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్‌సీఎల్ సంస్థలో 4,500 మందికి ఉద్యోగాలు లభించాయి. విస్తరణ ద్వారా రాష్ట్రంలో మరో 5,500 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఫేజ్ -2లో భాగంగా నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టి మరో 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఐటీలో ప్రస్తుతం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వారు తెలిపారు.

# రుణమాఫీలో ఆలస్యం సరికాదు

**హైదరాబాద్:** రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు.

వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళు _న్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62? వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించండి. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నాం. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధి చేయండి. 20 24-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నాను. మొదటి క్వార్టర్ లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62శాతం వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. రాష్ట్రం యొక్క నగదు నిల్వలనిష్పత్తి



మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకర్లది కీలకపాత్ర అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతుల ఖాతాల్లో తప్పులు సరిదిద్ది వారికి లబ్ది చేకూరేలా చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో పంటలు సాగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం కింద రూ.18వేల కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని తుమ్మల చెప్పుకొచ్చారు. కొంత మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని, అందుకు రకరకాల కారణాలు ఉన్నాయని చెప్పారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరించి రైతులకు తోడుగా నిలవాలని బ్యాంకర్లకు మంత్రి సూచించారు. నగదు జమ కాని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదని మంత్రి చెప్పుకొచ్చారు.గ్రామస్థాయిలో పని చేసే బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను రైతుల రుణ ఖాతాల్లో తప్పులు సరిదిద్దేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా బ్యాంకర్లను మంత్రి తుమ్మల కోరారు. రుణ మాఫీ చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం



హైదరాబాద్: డా.బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి రాష్ట్ర అధికార పీఠమైన సచివాలయమే అన్ని విధాలుగా సముచితమైన స్థానమైనందున అక్కడే సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని స్పష్టంచేశారు. ఈ ఏడాది డిసెంబరు 9న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించిన రోజు, అందుకు కారకులైన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆ తేదీని నిర్ణయించినట్లు వివరించారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా సోమాజిగూడలోని ఆయన విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్ఠంగా మారింది. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు లభించాయి. 1980 దశకంలోనే దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ. మహాత్మాగాంధీ స్ఫూర్తితో రాజ్యాంగ సవరణ చేసి పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. ఇలా దేశ ప్రగతికి బాటలు వేసిన రాజీవ్ విగ్రహాన్ని సచివాలయం ముందు ప్రతిష్ఠించడం సముచితం. కానీ కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అధికారంలోకి వస్తే విగ్రహాన్ని తొలగిస్తామంటున్నారు. ఎవరైనా చేతనైతే విగ్రహంపై చేయి వేయండి చూద్దాం' అంటూ సీఎం సవాల్ విసిరారు. 'ఓడిపోయినా భారాస నేతల తీరు మారలేదు. మీరు మళ్లీ అధికారంలోకి రావడం కలే. మీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు.. ఇప్పుడు ఏదేదో మాట్లాడుతున్నారు' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

హైదరాబాద్: తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సెక్రటేరియట్ ఆవరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం ప్రకటించారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడ తెలంగాణ తల్లిని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసినట్లు వెల్లడించారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో మరోసారి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి.... ఇందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచివాలయ ఆవరణను పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు స్థలం, ఏరియా డిజైన్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు.

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సూచించారు. పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం వెంట డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భేటీ అయ్యారు. అక్టోబర్‌లో నిర్వహించే అలయ్‌భలయ్ కార్యక్రమానికి రావాలని కోరారు. దత్తాత్రేయతో పాటు ఆయన కూతురు కూడా ఉన్నారు.

# కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు

**హైదరాబాద్:** లిక్కర్ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు వినిపిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వీకి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యనించారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి.. రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ

దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడిందన్నారు. కాంగ్రెస్ నేతలే కేసీఆర్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నారని కేంద్ర మంత్రి చెప్పారు. అభిషేక్ సింఘ్వీ పెద్ద న్యాయవాది, అనుభవజ్ఞుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టుల్లో, పార్లమెంట్‌లో గట్టిగా వాదిస్తారని అనుకున్నా. కానీ తీరా చూస్తే.. లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలి. ఇన్నాళ్ళు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం.. జైలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జైలుకు పంపలేదు? ఎందుకంటే కాంగ్రెస్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు. రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు కల్ల. బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ. ఆ పార్టీతో పొత్తు ఉండదు. కాంగ్రెస్,



బీఆర్ఎస్ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం తథ్యం.' అని బండి సంజయ్ అన్నారు. అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు. ఈ కారణంగానే బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాము 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిలదీస్తుంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజీవ్ గాంధీ విగ్రహం పేరుతో లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సరైన గుణ పాఠం చెబుతారన్నారు. బీజేపీనే కవితకు బెయిల్ ఇప్పిస్తోందని చెప్పడం దుర్మార్గం అన్నారు. బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాదిరిగా కోర్టులో కవిత బెయిల్ కోసం వాదిస్తున్నామా? అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. బెయిల్ ఇచ్చేది

కోర్టులు అని.. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సరికాదని వార్నింగ్ ఇచ్చారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశంపై స్పందించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పందించిందన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని, జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హిందూ సమాజం అంతా సంఘటితం కావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు .

# రుణమాఫీ కాలేదని అధికారులును నిలదీసిన రైతులు

**నేలకొండపల్లి, ఆగస్టు 20 మన సాక్షి:**



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పొందేందుకు తమకు అర్హత లేదా అని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం నిర్వహించిన సమావేశం లో రైతులు వ్యవసాయాధికారులను నిలదీశారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రుణమాఫీ రాని రైతులు తరలివచ్చారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి ప్రసాదావు మాట్లాడుతుండగా అడ్డుకున్నారు. అర్హత ఉన్న రైతులకు ఎందుకు రుణమాఫీ వర్తించదు అని ప్రశ్నించారు. వివిధ కారణాల చూపుతూ రైతులకు రుణమాఫీ రాకుండా చేశారని అగ్రహించారు. రైతులు అరుపులు, కేకలతో సమావేశం రసాభసా గా మారింది. సమావేశంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఏవో ప్రసాదావు -తమకు ఎలాంటి గైడ్లైన్స్ రాలేదని చెప్పటంతో రైతులు మండిపడ్డారు. విది విదానాలు రానప్పుడు ఎందుకు సమావేశం నిర్వహించారని.నిలదీశారు. అలాంటప్పుడు ప్రత్యేక సెల్ ఎవరి కోసమని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న వారికి రుణమాఫీ వస్తుందా రాదా అని నిలదీశారు. అధికారుల వద్ద సమాధానం మిన్నికుండిపోయారు. ఈ మీటింగ్ వలన ఎలాంటి ప్రయోజనం లేదంటూ సమావేశం నుంచి రైతులు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రసాద్రావు, ఏఈవో లు శిరిష, దుర్గాభవాని, అవినాష్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, రైతు సంఘం ప్రతినిధులు దండా నరసింహారావు, నూక హనుమంతరావు,పాకనాటి సీతారామిరెడ్డి, పాపయ్య, నాగేశ్వరరావు, వెంకన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ మహిళా సాధికారతకి కృషి చేశారు

## మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల జిల్లా ఆగస్టు20,(మన సాక్షి)**



రాజీవ్ గాంధీ మహిళా సాధికారత కోసం కృషి చేశారని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు.
భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. మన దేశంలోని మహిళల బలోపేతానికి ఆయన ఎల్లవేళలా కృషి చేశారని, పంచాయతీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కృషి చేశారని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చేర్మెన్ గిరి నాగభూషణం మరియు జి ఆర్ దేశాయి, పీసీసీ నాయకులు బండ శంకర్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి శోభారాణి పిప్పరి అనిత , స్థానిక కౌన్సిలర్లు , కాంగ్రెస్ నాయకులు , వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు...!

## - ఏడిఏ నూతన్ కుమార్,

**కంగ్టి, ఆగస్ట్ 20, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ నూతన్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎంకెమురి గ్రామాన్ని సందర్శించి పరిసరాలను పరిశీలించారు. అపరిశుభ్రత వాతావరణం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఇందులో ఎంపీఓ సుభాష్ ఉన్నారు.

**" బాబులగాం గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీఓ "**

**- ఎంపిడిఓ సత్తయ్య,**

కంగ్టి మండలం బాబులగాం గ్రామాన్ని ఎంపీడీవో సత్తయ్య మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, వాటి పురోగతిపై, పంచాయతి కార్యదర్శి స్థానికులతో చర్చించారు. గ్రామంలో కలియతిరిగి పరిసరాలను పరిశీలించారు. స్థానిక పాఠశాల, అంగన్వాడి సందర్శించి తనిఖీ చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అర్ధమయ్యేలా సులభతర విద్యను అందించాలని ఎంపీడీవో టీచర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# చెట్లను నరికిన పల్లె ప్రకృతి వనం పరిశీలన


**చింతపల్లి,ఆగస్టు 20,మన సాక్షి:**



చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో సోమవారం గుర్తు తెలియని దుండగులు చెట్లు నరికి తరలించిన విషయం ప్రజలకు విధితమే. ఈ నేపథ్యంలో పలు పత్రికలలో "పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికివేత" అనే శీర్షికతో వచ్చిన సమాచారాన్ని మండల అధికారుల ఫిర్యాదును అందుకున్న నల్గొండ జిల్లా డిఆర్డిఏ దేవరకొండ క్లస్టర్ ఏపీ డి బాలకృష్ణ మంగళవారం ఎంపీడీవో సుజాతతో కలిసి పల్లె ప్రకృతివనాన్ని పంచనామా నిర్వహించారు. పల్లె ప్రకృతి వనంలో 3000 మొక్కలను సంరక్షించారని, వాటి గురించి ఎంపీఓ, ఏపీఓలను అడిగి తెలుసుకున్నారు. అందులో 85 ఏపుగా ఎదిగిన చెట్లను నరికి తరలించకపోయారని తేల్చేశారు. నరికిన చెట్ల విలువ 9,540 విలువ ఉంటుందని నిర్ధారించారు. పల్లె ప్రకృతి వనం మొదలుపెట్టిన నుండి ఇప్పటివరకు అయినటువంటి వ్యయం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సంఘటనపై వాటి వివరాలను సేకరించి పూర్తి నివేదిక నల్గొండ డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డికి తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనం లోని చెట్లను నరికి తరలించిన వారిని త్వరలో గుర్తించి వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంపీ ఓ ప్రవీణ్ శ్రీధర్, ఏపీవో శౌరి రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ఫకీర, పంచాయతీ సెక్రెటరీ ఓర్సు సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ జయంతి

**మిర్యాలగూడ, ఆగస్టు 20, మన సాక్షి :**



స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని మిర్యాలగూడ లో మిర్యాలగూడలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.
మిర్యాలగూడ రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పూలమాలలు వేసిన వాళ్ల అర్పించారు.
కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, పయిడిమర్రి నరసింహారావు, మెరుగు రోశయ్య, అవుల బక్క రెడ్డి, ఖాదర్ పట్టణ కౌన్సిలర్లు సలీం, గోవింద్ రెడ్డి, సైదిరెడ్డి, పొదిల వెంకన్న యాదవ్ యువజన కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, అజయ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# కులం పేరుతో దూషించారని ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు

**రామసముద్రం ఆగస్ట్ 20,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం కుదురుచీమన పల్లె గ్రామ పంచాయతీ ఎంబాడి గ్రామంలో వాలీబాల్ ఆడుతూ చిన్నగొడవలు అవడంతో మాట మాట వచ్చి కులం పేరుతో దూసించారని ఎంబాడి గ్రామస్తులు ఆంజమ్మ, ఆంజప్ప, వెంకటరమణప్పల పై వనగానిపల్లె గ్రామానికి చెందిన వెంకటరమణ, ఆరు మంది వ్యక్తులు దౌర్జన్యం చేసి కొట్టి కులం పేరుతో దూసించి అవమాన పరిచినందుకు ఆరుమంది పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 20 మనసాక్షి :-**

జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు 2025 సంవత్సరం కొరకు అర్హులైన బాల, బాలికల కు అందించనున్న బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా మరియు విష సంక్షేమ శాఖ అధికారి ఎం. జయ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 05 సంవత్సరం నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలు అర్హులన్నారు. వివిధ
రంగాలలో ఆవిష్కరణలు, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర సాంకేతిక పర్యావరణం, కళలు సంస్కృతి రంగాలలో ప్రతిభాకనపర్చిన బాలబాలికలు ఈనెల 31 లోపు హెచ్ టి టి పి:/అవార్డ్స్. జివో వి. ఇన్ అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మరకత శివాలయంలో లక్ష్మి పూజలు చేసిన సీరియల్ యాక్టర్




**శంకర్పల్లి: ఆగస్టు 20: (మన సాక్షి):**

శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం కలిసుందాం రా, సాధన, కుంకుమ పువ్వు, అమ్మాయి గారు సీరియల్ యాక్టర్ లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూజారి సాయి శివ ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం తన జన్మ ధన్యమైందని ఆమె అన్నారు. మిస్టర్ బచ్చన్, స్కంద, తమ్ముడు, సోగ్గాడు చిన్నినాయన, యాత్ర 2, సినిమాల్లో నటించానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ రాజు, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్ ఆమెకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి జనార్దన్, కమిటీ సభ్యులు హనుమంతు పాల్గొన్నారు.

# స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి

**ముదిగొండ (మన సాక్షి)ఆగస్ట్ 20:**



ముదిగొండ కేంద్రం లో సైడ్ డ్రైనేజీ, పశువుల ఆసుపత్రి పలు సమస్యలపై సోమవారం జిల్లా కలెక్టర్ కి సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.. అయితే స్పందించిన గ్రామ పంచాయతీ సెక్రటరీ సీహెచ్ రామకృష్ణ సైడ్ డ్రైనేజీ, పశువుల ఆసుపత్రి, అంగన్వాడి కేంద్రం, వాటర్ ట్యాంక్ పరిసరాలను గ్రామ పంచాయతీ సిబ్బందితో పిచ్చి మొక్కలను, సైడ్ డ్రైనేజీ లో ఉన్న చెత్త చెదారం తొలగించి శుభ్రం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఇరుకు రాము, అంతోటి ఆదినారాయణ,పాలకుర్తి వీరభద్రం, కొమ్ము రవి,తుడుం నాగేశ్వరరావు,గుర్రం నరసమ్మ,గుంజ వెంకటరమణ,ఇరుకు నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# ముదిగొండ పోలీస్ స్టేషన్ స్థాయిని పెంచింది ఎస్ హెచ్ ఓ గా సిఐ

**ముదిగొండ (మన సాక్షి) ఆగస్ట్ 20:**



ముదిగొండ పోలీస్ స్టేషన్ కి కొత్తగా సీఐగా బాధ్యతలు వడ్డేపల్లి మురళి స్వీకరించడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన సీఐ ఈ విధంగా మాట్లాడారు,పారిశ్రామిక ప్రాంతం కావడం, మండలం విస్తీర్ణం ఎక్కువగా ఉండటం వల్ల పోలీస్ స్టేషన్ స్థాయిని పెంచడం జరిగింది.
ప్రస్తుతం గ్రామాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మూడో నేత్రంగా పనిచేస్తాయి.ప్రతి గ్రామంలో అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకుంటాం.మండలంలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి ప్రత్యేక శ్రద్ధతో శాంతి భద్రతలను కాపాడేవిధంగా పనిచేస్తా.అక్రమ రవాణా, వ్యాపారం పై చర్యలు తీసుకుంటాం.ఇప్పటివరకు ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ సిఐగా విధులు నిర్వహించి ముదిగొండ మండల ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపడుతున్న అని తెలియజేశారు..

# కన్నుల పండువగా రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 20 మనసాక్షి**



జిల్లా కేంద్రంలోనిలోని పరిమళపురం వీధిలో గల శ్రీ గురు రాఘవేంద్ర స్వామి దేవాలయంలో స్వామివారి 353వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనవి. ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పూర్వారాధనను కన్నుల పండువగానిర్వహించారుఈసందర్భంగా సుప్రభాతం నిర్మల్యం, పంచామృతాభిషేకం, మహాపూజ, తులసి అర్చన, శ్రీరాఘవేంద్ర స్వామివారి అష్టోత్తరపారాయణం, మహా నైవేద్యం, అస్తోదకం అలంకారపంక్తి భజన, పల్లకిసేవా, డోలోత్సవం, మహా మంగళహారతి సర్వసేవా సర్వదర్శనం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. జ్యోతిష్య పండితులు విద్వాన్ అనిల్ దేశాయి దార్మిక ప్రవచనం చేస్తు కొలిచే వారికి కొంగు బంగారమై విరాజిల్లుతు నిత్యపూజలు అందుకొంటున్న శ్రీ రాఘవేంద్ర స్వామి సేవలు అపారమని ప్రతి ఒక్కరు స్వామి వారి సేవాలో తరించాలని అన్నారు ఇకార్యక్రమంలో అర్చకులు నర్సింహా చారి, ధరణి ధర్, శేషు నర్సింహా, నారాయణ్ రావ్, వేణు ప్రహల్లద ప్రసాద్, సంజీవ్, గోపాల్ రెడ్డి , రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలోకి యువత చేరిక...

**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (మన సాక్షి ):**



జనసేన పార్టీలోకి యువత రావడం ముదావహమని పార్టీ సిద్ధాంతాలు నచ్చడం వల్లే జనసేన పార్టీలో చేరికలు జరుగుతున్నాయని కూకట్పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. కెపిహెచ్బి కాలనీ 9వ పేస్, గోకుల్ ప్లాట్స్ కు చెందిన పలువురు యువకులు జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి ఆకర్షితులై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ప్రేమ్ కుమార్ నివాసమైన రాంకి విల్లా వద్ద జనసేన నాయకులు శ్రీనివాస్ గోవిందా ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరారు. జనసేన పార్టీలో చేరిన వారిలో ఎం .రమేష్ ,బి . శంకర్రావు , చాంద్ భాష, ఎం.శివకుమార్ , వి.నాగేంద్ర రెడ్డి, వి .శివ , వెంకట్ రాములు , వి .గంగాధర్ తదితరులు పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతు తెలంగాణలో కూడా జనసేన పార్టీ బలోపేతం చేయుటకు కార్యకర్తలు అందరూ సమీక్షగా పనిచేయాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పాలన, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు.
ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లాశంకర్, కెపిహెచ్బి కాలనీ డివిజన్ ప్రెసిడెంట్ కలిగినీడి ప్రసాద్ , వీర గడ్డం, మోహన్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ పై నిర్లక్ష్యం వద్దు

**నేలకొండపల్లి, ఆగస్టు 20 మన సాక్షి:**



గ్రామాలలో శానిటేషన్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య అన్నారు. మండలం లోని బుద్దారం లో మంగళవారం ఉచిత వైద్య శిభిరం ను నిర్వహించారు. శిభిరం ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సీజనల్ లో వచ్చే వ్యాధుల పట్ల అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జ్వరాల భయంతో ప్రవేట్ హాస్పిటల్ కు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని అన్నారు. ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది గ్రామాలలోకి వచ్చి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తెలుసుకోవాలని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని -సూచించారు. గ్రామాలలో ఏర్పాటు చేసే వైద్య శిభిరం ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి. వెద్య సిబ్బందిపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి మాత అఖండ జ్యోతుల ఊరేగింపు.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 20 మనసాక్షి**



జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వాడి తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చౌడేశ్వరి మాత అఖండ జ్యోతుల ఊరేగింపును మేళతాళలతో భజన సంకీర్తనలతో పుర వీదుల గుండ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు దేవాలయంలో అమ్మవారికి సుప్రభాతం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, విశేషపూజలతోపాటు పుష్పాలంకరణ మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. తోగుటవీరక్షత్రియసంఘం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పట్టణప్రజలు అమ్మవారినిదర్శించు కున్నారు.

# యువత రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి..

మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (మన సాక్షి ):**



మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్బంగా కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ రాజీవ్ సర్కిల్ దగ్గర, మూసాపేట డివిజన్ మున్సిపల్ ఆఫీస్ దగ్గర, బాలానగర్ డివిజన్ పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా కార్యదర్శి పుష్పా రెడ్డి తదితరులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిని అధిరోహించి ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చారన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి టెక్నాలజీని అభివృద్ధి చేసారని కొనియాడారు. యువత రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతిక విప్లవానికి నాంది పలికి తద్వారా దేశ పురోభివృద్ధికి బాటలు వేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని, దేశంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించారని, ఆయన కృషి వల్లనే స్థానిక సంస్థలలో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ లు వచ్చాయని గుర్తు చేసారు. రాజీవ్ గాంధీ ఆశయాల స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడేందుకు యువత పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, శేరి సతీష్ రెడ్డి, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, మొయినుద్దీన్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పటేల్ శ్రీకాంత్ గౌడ్, శివ గౌడ్, రవి ముదిరాజ్, అరవింద్ రెడ్డి, రంగస్వామి, అప్పారావు, ఫణింద్ర, అక్బర్, గంధం యేసురాజు, సంజీవ, నర్సింహా యాదవ్, మహేందర్, భరత్, చున్ను పాషా, వెంకటేష్ గౌడ్, ఐఎన్ టియూసి నర్సింహా యాదవ్, సునీల్ యాదవ్, కలికోట శంకర్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా డివిజన్ అధ్యక్షులు రజిత, మారుతీ, రేణుక, జోజమ్మ, రేష్మ, స్వరూప, సాయి భారతి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ కు ప్రజలు సహకరించాలి

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి

**మిర్యాలగూడ టౌన్,ఆగస్టు 20, మన సాక్షి:**



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 21న భారత్ బంద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి తెలిపారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..యస్సీ, యస్టీ ఉపవర్గీకరణ కు రాష్ట్రాలకు స్వేచ్ఛ కల్పిస్తూ ఇచ్చిన సుప్రీం తీర్పును నిరసిస్తూ 21వ తేదీన దేశంలోని వివిధ దళిత సంఘాలు అన్ని భారత్ బంద్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. భారత్ బంద్ ను మాల, మాల ఉపకులాల ప్రజలు, ప్రజా సంఘాలు అందరు కలిసి తమవంతుగా ఈ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ కార్యాలయాలు, రవాణా సంస్థలు ప్రైవేటు వ్యాపార సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, ఫిల్లింగ్ స్టేషన్లు, సినిమా హాల్ లు స్వచ్ఛందంగా మూసివేసి బందుకు సహకరించాలని కోరారు. జరిగే భారత్ బంద్ కు ఎవరు అంతరాయం కలిగించిన జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని భారత్ బంద్ ని స్వచ్ఛందంగా పాటిస్తారని ఆశిస్తూ, తమ పోరాటానికి సహకరించాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఉపసంహరించుకునే అంత వరకు పోరాటం కొనసాగుతుందని చెప్పారు.బందుకు ప్రజలు సహకరించాలని మరొకసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, మాల మహానాడు జాతీయ విద్యార్థి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎస్టీ సంఘం రాష్ట్ర నాయకులు రామారావు నాయక్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ నాగటి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**నడిగూడెం,ఆగష్టు 20, మన సాక్షి :**



దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని కాగిత రామచంద్రాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 32 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఎనలేని కృషి చేశారని, ఓటుహక్కు వయస్సును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఓటుహక్కు ను కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, గుర్రం నీలిమా గాంధీ, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సంధ్య, నాయకులు ముదిరెడ్డి వెంకటరెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పప్పుల రవి, సత్తార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య శిభిరం

**మంగపేట ఆగస్టు 20, మన సాక్షి**



ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించగా ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ దనసరి సూర్య, ఈ వైద్య శిభిరం లో ఫాదర్ కొలంభో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికర్ జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ చిన్నప్ప రెడ్డి బృందం టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, లివర్, గుండె, కిడ్నీ, కాళ్ళ నొప్పులు. మొదలగు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది
దాదాపుగా సుమారుగా 800 నుండి 900 వందల మందికి పైగా మెగా వైద్య శిభిరానికి హాజరై వారి ఆరోగ్యా సమస్యలును చూపించుకొని విజయవంతం చేయడం జరిగింది ఈ వైద్య శిభిరం లో ప్రజలు మాట్లాడుతూ సీతక్క, ఇప్పుడే కాదు ఎప్పుడైనా ఎక్కడ ఉన్న ప్రజల కోసంమే పని చేస్తుంది అని అన్నారు.
పట్టణ కేంద్రం లో ప్రవేట్ హాస్పటల్ కి వెళ్తే లేని పోని సమస్యలు ఉన్నాయని ఎక్కువ మొత్తంలో డబ్బులు అవుతున్నాయి. కానీ ఎలాంటి క్యాంపులు పెట్టి ప్రజల అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని వైద్య శిబిరం నిర్వహించడం మాలాంటి పెద ప్రజలకు బాగుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్ధి ఇస్సార్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపఅధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, ప్రధాన కార్యదర్శి కటబోయిన నర్సింహారావ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు టీవీ హిదయాతుళ్ళ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, మండల కార్యదర్శి ఏంపల్లి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు జంగం భాను, ఉప అధ్యక్షులు కుర్సం రమేష్, ప్రధాన కార్యదర్శి లు చెట్టుపల్లి ముకుందాం, బడిశా ఆదినారాయణ, గ్రామ అధ్యక్షులు ఎస్.కె హుసేన్, తాతినేని హరికృష్ణ, మండల సీనియర్ నాయకులు.మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కొమరం బాలన్న, బసరికాని హరికృష్ణ, నాగార్జున, యువజన కాంగ్రెస్ నాయకులు. ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, నరేష్, ఎడ్ల అర్జున్, బూర్గుల సతీష్, మీరాజ్, పాల్గొన్నారు.

# వాహనాల ఆకస్మితనిఖీ

**నారాయణపేట టౌన్, ఆగస్టు 20 మనసాక్షి :-**



జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో మంగళవారం రాత్రి సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆకస్మి కంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వారు సూచించారు. నెంబర్ ప్లేట్ లేని, సరియైన పత్రాలు 10 ద్విచక్ర వాహనాలను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇకనుండి నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హెల్మెట్ లేకున్నా, వాహన పత్రాలు లేకున్నా వాహనాలను సీజ్ చేసి ఆర్టీవో కు రాయడం జరుగుతుందని తెలిపారు. అలాగే కార్లకు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

# ప్లాస్టిక్ కవర్స్ నిషేధ పట్టణంగా తీర్చిదిద్దాలి

**మిర్యాలగూడ, ఆగస్టు 20 మన సాక్షి:**



మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ అధికారులతో , ప్లాస్టిక్ కవర్స్ విక్రయదారులతో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి వ్యాపారస్తులకు మీ ద్వారా ప్లాస్టిక్ కవర్స్ ను తీసుకోవడం జరుగుతుంది.
కావున నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధ పట్టణంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్స్ నిషేధించే దిశగా ప్రజలతో పాటు ప్లాస్టిక్ కవర్స్ యజమాన్యులైన మీరు కూడా సహకరించాలని మీ ద్వారా ప్రజలు కూడా తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు.
మిర్యాలగూడ అభివృద్ధిలో మీరు కూడా పాత్ర వహించాలని ఆయన కోరారు. పర్యావరణానికి ప్రమాదం కాకుండా ఉండేటువంటి క్లాత్ కవర్స్ ని వాడాలని ఆయన సూచించారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు కూడా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు ప్లాస్టిక్ కవర్ వ్యాపారులు పాల్గొన్నారు.

# నిందితుడిని కఠినంగా శిక్షించాలని మేయర్ డిమాండ్




**రాజేంద్రనగర్ ఆగస్టు 20,మనసాక్షి :**

హత్యాచార ఘటనకు కారకులైన నిందితున్ని కఠినంగా శిక్షించాలని మేయర్ లతా ప్రేమ్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం బండ్లగూడ కార్పొరేషన్ లో మేయర్ లతా ప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో కోల్కతాలో డాక్టర్ మోమిత పైన జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ... ఎన్నో ఆశలతో ఎన్నో కలలతో బతుకుతున్న యువతులపై ఇలాంటి ఘటనలు జరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో డాక్టర్ల పై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని కలకత్తాలో హత్యాచార ఘటన కారణమైన నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డాక్టర్ల భద్రత కోసం నూతన చట్టాలు తీసుకురావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోని నిందితుడికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దేశంలో మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**కుల్కచర్ల, ఆగస్టు 20,మన సాక్షి:**



భారతదేశానికి కంప్యూటర్ అత్యధునిక విద్యను పరిచయం చేసింది భారతరత్న దేశ ప్రధాని రాజీవ్ గాంధీ అని కుల్కచర్ల మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 80 జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎండి షర్ఫుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి బాలయ్య, వేముల రాములు, గుండా బాల కృష్ణయ్య, కాకి ఆనంద్, పులింగ వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ భాస్కర్, వెంకట్ రాములు, సంగన్న, సారా వెంకటయ్య మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కుటుంబాన్ని పరామర్శించిన టియుడబ్ల్యూజే (ఐజేయు)

**మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 20 మన సాక్షి**



టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల ఉపాధ్యక్షులు, జర్నలిస్ట్ గోగు విజయ్ కుమార్ కుటుంబాన్ని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లాఉపాధ్యక్షులు ముక్తవరపు సత్యనారాయణ, కోర్నె పాపయ్య, గూడూరు మండల అధ్యక్షులు యాకాంబ్రం పరామర్శించారు.
ఇటీవల విజయ్ కుమార్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లానాయకత్వం విజయ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢసానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడ మండల కమిటీ విజయ్ కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని, జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ విజయకుమార్ కుటుంబానికి రూ.2వేల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) కొత్తగూడ మండలఅధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా, గూడూరు మండలఅధ్యక్షులు యాకాంబ్రం, గంగారం మండల అధ్యక్షులు బుర్కా యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు శ్రీధర్, జంగల వినయ్ కుమార్ జిల్లా నాయకులు శెట్టి పరశురాములు, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు దేశ వెంకన్న, ప్రచార కార్యదర్శులు ఈక నరేష్, తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, శ్రీహరి, కోశాధికారి భైరబోయిన అశోక్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, తాటి సుదర్శన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్లు కొవ్వొత్తులతో ర్యాలీ

**మంగపేట ఆగస్టు 20, మన సాక్షి**



పచ్చిమ బెంగాల్ రాష్ట్రం లో మహిళా వైద్యురాలిపై హత్యాచారం చేసి చంపిన దుండగులను కఠినంగా శిక్షించి ఉరితీయాలని వైద్యురాలు ఆత్మకు శాంతి కలగాలని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మరియు మంగపేట మండల ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు మంగపేట మెయిన్ సెంటర్ నుంచి తెలంగాణ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేశ్, ఆర్ఎంపీల సంఘం, మండల అధ్యక్షులు పరిమిల్ల శ్రీను, జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాస్ మండల కార్యదర్శి రవిందర్, ఆర్ఎంపీలు నరేష్, రాజేష్, కొమురయ్య, రవి జ్వాలా ట్రస్ట్ ఉపాధ్యాక్షులు కస్పా ముకుందం, గౌరవసలహాదారులు సయ్యద్ బాబా, కొమరం సందీప్, ట్రస్ట్ సభ్యులు మనోజ్, సాయితేజ, నితిన్, వంశీ, బాలాజీ, మనిదీప్, పండు, రామకృష్ణ, ఫ్రేమ్ కుమార్, రువిత్, తదితరులు పాల్గొన్నారు.

# వరద నివారణ చర్యలను చేపట్టాలి..

**శేరిలింగంపల్లి (ఆగష్టు 20)మన సాక్షి**



భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మాన్ సూన్ సహా అనుబంధ విభాగాలన్ని అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. ప్రధానంగా ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా యుద్ధ ప్రాతిపదికన వరద నివారణ చర్యలను చేపట్టాలన్నారు. భారీ వర్షం నేపథ్యంలో శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని నెక్టార్ గార్డెన్స్? గచ్చిబౌలి రోడ్ 1, బయోడైవర్సిటీ కూడలి, ఇందిరా నగర్, ఆలింద్ కాలనీ, లింగంపల్లి ప్రాంతాలలో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రహదారులపై నిలిచిన వరద నీటి నివారణ చర్యలను పరిశీలించి పలు సూచనలు చేసారు. అనంతరం జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరద నీరు కాలనీలను ముంచెత్తకుండా నాలాల్లో అడ్డుపడే వ్యర్థాలను వెంటనే తొలగించాలని, డ్రైనేజీలో నీరు వెళ్లిపోయేలా ఎటువంటి ఆటంకాలున్నా శుభ్రం చేయాలని సూచించారు. జోన్‌లో మూడు ప్రాంతాలలో వరద నీటిని మళ్లించేందుకు హోల్డింగ్ స్ట్రక్చర్ల నిర్మాణాలను చేపడుతున్నట్లు, వాటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రహదారులు, నాలాల పక్కన ఎటువంటి వ్యర్థాలు పేరుకోకుండా ఎప్పటికపుడు తొలగించాలని, లేని పక్షంలో ముంపుకు దారి తీసే ప్రమాదం ఉందని జోనల్ కమీషనర్ పేర్కొన్నారు. మాన్ సూన్ బృందాలు క్షేత్రస్థాయిలో ఉండి వరద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని జోనల్ కమీషనర్ స్పష్టం చేసారు. ఆయన వెంట ఎస్ఈ శంకర్, డీసీ రజనీకాంత్‌రెడ్డి , రమేష్ ఇతర అధికారులున్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,ఆగస్టు 20,మన సాక్షి :**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని బజారు వీధిలో వెలసి ఉన్న వినాయకుడి ఆలయంలోనూ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలోనూ ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకుల తోరణం తో శ్రీ వీరాంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అనంతరం మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ప్రతి మంగళవారం స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు అలాగే వినాయకుడికి సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మంత్రి ఆర్థిక సహాయం

**మాడుగులపల్లి,ఆగస్టు 20,మన సాక్షి:**



కొత్తగూడెం గ్రామంలో మందారి సైదులు వయస్సు (35) సంవత్సరాలు బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోయినాడు. ఇట్టి విషయాన్ని ఆర్ %ఁ% బీ,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి తక్షణమే స్పందించి 50,000/- రూ.లు ఆర్థిక సాయంగా స్థానిక తాజా మాజీ జెడ్పీటీసీ పుల్లె%శీ%ల సైదులు ద్వారా అందించారు. వారి పిల్లల చదువులకు,కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి సైదులు, మాజీ సర్పంచ్ నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ జాన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పరమేష్, హరీష్ రెడ్డి, శశి దర్ రెడ్డి ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే భారత్ బంద్ కు సహకరించాలి

**రామసముద్రం,ఆగస్ట్ 20,మన సాక్షి:**



ఎస్సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ 21బుధవారం చేపట్టిన భారత్ బంద్ ను ప్రతిఒక్కరూ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని మండలమాల మహానాడు అధ్యక్షులు టి కృష్ణప్ప మాలమహానాడు నాయకులు పిలుపునిచ్చారు. మాలమహానాడు నాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. బంద్ పాటించాలని విద్యా, వ్యాపార, రవాణా, బ్యాంకు తదితర సంస్థలను కోరారు. అనంతరం పోలీస్ లకు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమములో పాల్గొన్నా మాలమహానాడు అధ్యక్షులు టి కృష్ణప్ప, శివశంకర, అరికల రామాంజులు, జయరాజ్, నారాయణస్వామి, బాలాజీ, మెకానిక్ వెంకటేష్, రమణ,చంద్ర,శేషు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారికి ఫర్టిలైజర్ యజమానులు ఘన స్వాగతం

**పెన్ పహాడ్,ఆగస్టు 20,మన సాక్షి:**



మండల వ్యవసాయ అధికారిగా నూతనంగా విచ్చేసిన భానోత్ అనిల్ కుమార్ ను మండల కేంద్రం లో రైతు వేదికలో రైతులు ఫర్టిలైజర్ అండ్ విత్తనాల డీలర్స్ యజమాన్యం మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మీనారాయణ, జడ అభినవ్, బిట్టు హరీష్, ముదిగొండ సందీప్, గుండు లక్ష్మీనారాయణ, జానీ, భీమ్ పంగు ప్రవీణ్, సంతోష్, మహేష్, కనకయ్య, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఆంజనేయులు వివిధ గ్రామాల రైతు సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

# పిఆర్ టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**పెన్ పహాడ్,ఆగస్టు 20,మన సాక్షి:**




పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాలలో పాఠశాలల్లో పిఆర్ టి యుటిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సంధ్యాల వినోద్,నల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలం లోని టిఎస్ఎంఎస్ అనాజీపురం, జెడ్పిహెచ్ఎస్ అనాజీపురం, మండల ప్రజా పరిషత్ ఉన్నంత పాఠశాల దోసపహాడ్, జెడ్ పి హెచ్ ఎస్ అన్నారం.యుపిఎస్ పొట్లపహాడ్, కేజీబీవీ పెనపహాడ్, మండల ప్రజా పరిషత్ సింగిరెడ్డి పాలెం , మొదలగు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు 2024-25 సంవత్సరం కు పిఆర్ టియుటిఎస్ సభ్యత్వ%శీ% అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, మాస పత్రిక సంపాదక కమిటీ సభ్యులు తంగేళ్ల జితేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు సాధించడంలో పి ఆర్ టి యు సంఘం ఎల్లప్పుడు చురుకుగా పనిచేస్తుంది అని, త్వరలో పి ఆర్ సి అమలు, పెండింగ్ డి ఏ ల మంజూరు, క్యాష్ లెస్ హెల్త్ కార్డ్స్. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్స్ చేపట్టడం కే జి బి వి ఉపాధ్యాయులకు ఆప్షనల్ హాలిడేస్ వర్తింపు, కేర్ టేకర్ ని ఏర్పాటు చేయడం మొదలగు సమస్యల సాధన కోసం రాష్ట్ర నాయకత్వం పని చేస్తుందని చెప్పారు ..ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, మామిడి వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు యరగాని లింగయ్య, రాచూరి కృష్ణయ్య,,మండన్ కిరణ్, నయీమ్, సతీష్, సలీం పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ,ఆగస్టు 20, మన సాక్షి:**



భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశ్రయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, పొదిలి శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అమలుకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**పెద్దపల్లి ధర్మారం ఆగస్టు 20. మన సాక్షి**



మూడు విడతల్లో 51వేల 393 మంది రైతులకు 378 కోట్ల రుణమాఫీరుణమాఫీ పై ఫిర్యాదులను వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలిరైతు రుణమాఫీ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్
ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకం ఫలాలు సంబంధిత లబ్ధిదారులైన రైతులకు చేరే విధంగా బ్యాంకర్లు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు రుణమాఫీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ, 2 లక్షల రుణమాఫీలో భాగంగా ప్రభుత్వం 3 విడుతలలో 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేశాయని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 51వేల 393 మంది రైతులకు 378 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు.

ప్రభుత్వ రైతుల రుణాలు మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసినందున రుణమాఫీ ఫలాలు సదరు రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రుణమాఫీ లబ్ధిదారులకు సంబంధించిన రుణాలు పూర్తి స్థాయిలో రెన్యూవల్ చేయాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల్లో రుణమాఫీ రైతుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రుణమాఫీ సంబంధించి మండలంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు కేంద్రాల ద్వారా రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఆధార్ కార్డ్ తప్పుగా ప్రచురణ కావడం, రైతుల వివరాలు సరిగ్గా లేకపోవడం, ఆధార్ కార్డు పేరు, రుణ ఖాతా లలోని పేరు వేర్వేరుగా ఉండటం, కుటుంబ సభ్యుల నిర్ధారణ, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగస్తులు , సర్వీస్ పెన్షన్ పొందుతున్న వారు ఉండటం, పట్టా పాస్ పుస్తకం లేని ఖాతాలు మొదలైన వివిధ సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నివేదిక రూపొందించి సదరు రైతులకు కూడా రుణమాఫీ పథకం అమలయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు

రుణమాఫీ పథకం కింద ఇప్పటి వరకు లబ్ధి చెందని రైతులు తమ ఫిర్యాదులు, సందేహాలను రైతు వేదిక లోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని అన్నారు. ప్రతి రైతు దరఖాస్తు పరిశీలించి అర్హులందరికీ రుణమాఫీ వర్తింప చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు, అధికంగా ఉన్న రుణాన్ని చెల్లించి, ఆ చెల్లింపు పత్రం వివరాలు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిలో పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చెపట్టాలి

**మాడుగులపల్లిబీ ఆగస్టు 20,మన సాక్షి:**




మాడుగులపల్లి మండలం ధర్మపురం గ్రామంలో జాగృతి ప్రాజెక్టు లో భాగంగా యల్డిసి (ఎల్ డి సి), దేశపాండే మరియు బాయిర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్తిలో వచ్చు గులాబి రంగు పురుగు యొక్క యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది. బేయర్ క్రాఫ్ సైన్స్ ఆఫీసర్ డి. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నదని రైతులు విత్తిన 45 రోజుల నుండి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగాకర్షక బుట్టలు అమర్చి వరసగా 3 రోజులు బుట్టలలో 8 తల్లిరెక్కల పురుగులు పడడం గమనించి తరువాత పురుగు మందులను పిచికారి చేసుకోవాలి అని తెలియజేయడం జరిగింది.కంపెనీ ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేష్ మాట్లాడుతూ పత్తి నాణ్యత కాపాడుకొని మంచి దిగుబడి పొందాలని చెప్పారు.దేశ్పాండే ఫౌండేషన్ పియు మేనేజర్ జొన్నల హరీష్ మాట్లాడుతూ పత్తి పంటలో సుస్థిర పద్ధతుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో
ఎల్ డి సి అసిస్టెంట్ మేనేజర్స్ అఖిలేష్, రావుబ, బేయర్ కంపెనీ నుండి లక్ష్మీనారాయణ, దేశ్పాండే ఫౌండేషన్ పియు మేనేజర్ జొన్నల హరీష్ ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ సుమారు 120 రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 120 మంది రైతులకు ఉచితంగా 8 చొప్పున లింగాకర్షక బుట్టలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి అంజి కే సుధాకర్ ఎం ప్రశాంత్ ఎం నాగయ్య పి కాశయ్య రామ్మూర్తి కే లింగస్వామి మీ భార్గవ్ మధు జై శ్రీధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవి మరింత భాధ్యత ను పెంచింది.

## ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 20 మనసాక్షి :-**



నారాయణపేటనియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి ఎంతో భాధ్యతను పెంచిందని దానిని మరింత భాధ్యతగా భావించి వారికి మేలు చేసే మంచి పనులు చేస్తూ వారికి మరింతగా సేవ చేస్తానని స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి జన్మదినాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో పార్టీ నాయకులు, అభిమానుల,మధ్య ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా తనపై చూపిస్తున్న వెల కట్టలేని ఇంతటి మీ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే హెూదాలో మొదటిసారిగా జరుపుకునే ఈ జన్మదినం తనకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు.

ఇదే ఆగస్టునెలలో తనతో పాటు తన తండ్రి,తాత పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేదాన్నరు.ఈ సందర్భంగా తన తం ్రడి , తా తా న ం త ల ం చ ం కో ని ఎమ్మెల్యేకన్నీటిపర్యంతమయ్యారు.నాపై మీరు చూపుతున్న ప్రేమభిమానాలు ఆశీస్సులు, దీవెనలు ఇలాగే ఎల్లవేళలా ఉండాలని కోరారు.రాబోయే నాలుగేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను,వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించుకుంటూ వెళ్తానన్నారు.మాజీ డిసీసీ అధ్యక్షుడు కుంభం.శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గెలిచినా తర్వాత వారి తండ్రి, తాత ల ఆశయన్ని నెరవేర్చుతూ నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం సాధించి ప్రజలగుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించారన్నారు. వచ్చే కొన్ని రోజుల్లో ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి,ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేయబోతున్నారన్నారు .అనంతరం అభిమానులు,పార్టీ నాయకులు,కార్యకర్తల మధ్యనా కేక్ కట్ చేశారు. అంతకుముందు సాయి హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్లో నిర్వహించిన వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు మక్తల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగం బండ నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి లు పాల్గొని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి కి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

గజమాలతో ఘన సత్కారం ::

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్యన జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తాలో ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డికి 'పేట'మున్సిపల్ చైర్మన్ గందే.అనసూయ చంద్రకాంత్ శాలువా,గజ మాలతో ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి జన్మదినం సందర్భంగా సందర్భంగా పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన, ఆక్యూప్రెసర్ వైద్య శిబిరం, మరియు రక్త దాన శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.అదేవిధంగా పాత బస్టాండ్ దగ్గర ఉన్న చిల్డ్రన్స్ హాస్పిటల్ దగ్గర విల్స్ ఆన్ మిల్స్ కార్యక్రమం ద్వారా రోగులకు అన్నదానం నిర్వహించారు. అక్కడే శ్రీ సాయి హాస్పిటల్ లో డా.గందే కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డయాబెటిక్ పరీక్షల క్యాంపును ప్రారంభించారు

.వాటితో పాటు వైదిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి. వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సదా శివారెడ్డి,కోట్ల.రవీందర్ రెడ్డి,ఎండి. గౌస్, బోయ శరణప్ప, మనోహర్ గౌడ్, సరాఫ్ నాగరాజు, మరియు వివిధ మండలాల అధ్యక్షులు నరహరి, బాల్ రెడ్డి, వీరన్న,రవీందర్, కౌన్సిలర్లు మహేష్, రాజేశ్వరి,నారాయణమ్మ, జొన్నల అనిత సుభాష్, వరలక్ష్మి కార్తీక్, అమీరుద్దీన్ సరిత సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, లతో పాటు నియోజకవర్గం లోని అన్ని మండలాల సింగిల్ విండో చైర్మన్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**పెన్ పహాడ్,ఆగస్టు 20,మన సాక్షి:**

మండల పరిధిలో ధూపహాడ్ గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పూలదండలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు, సూర్యాపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ అర్థికేశవులు అధ్యక్షతన రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో దేశంలో పేదరికం లేకుండా పోవాలని గాంధీ కుటుంబం 20 సూత్రాల పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి పేదవాడికి గూడు గుడ్డ బ్యాంకులలో లోన్లు ఏర్పాటు చేసి పేద ప్రజల కొరకు ప్రధాని రోజ్గార్ యోజన ఉపాధి హామీ పనులను ప్రవేశపెట్టింది రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద పోలు వెంకటేశ్వర్లు, సునీల్, దొంగరి సైదులు, వెంకన్న, వీరయ్య, ప్రేమయ్య, నవీను, శ్రీను, ఉపేందర్, సత్యం హుస్సేన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# భారీ వర్షాలకు ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 20 ,మన సాక్షి:**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపద్యంలో ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం అయన ఖమ్మం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో భారీ వర్షాలు, ధరణి,నూతన రెవిన్యూ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రానున్న 5 రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని ,అందువల్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండడంతో పాటు, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని , ముఖ్యంగా ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని ,ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు.






భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం లేదా నడిపించడం చేయాలని అన్నారుప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులతో తీసుకురానున్న కొత్త రెవిన్యూ చట్టంపై ఈనెల 23 ,24 తేదీలలో జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి మేధావులు, సీనియర్ సిటిజన్ల అభిప్రాయాలను తీసుకొని రాష్ట్ర స్థాయికి పంపించాలని ఆయన కోరారు. ధరణి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్లు పెండింగ్లో ఉన్న అన్ని ధరణి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వేగవంతం చేయాలని,గతంలో ఏవైనా డాక్యుమెంట్లు అప్లోడ్ చేయనట్లయితే ఇప్పుడు అప్లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున అలాంటి వాటిని గుర్తించి అప్లోడ్ చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ రానున్న 5 రోజులపాటు, భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా సాగునీటి ట్యాంకులు , చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు, కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ,అవసరమైతే ట్రాఫిక్ ను మళ్ళించాలని తెలిపారు. ఈ నెల 25 వరకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసిందని అన్నారు. పరిస్థితులను బట్టి ఆయా జిల్లాలలో పాఠశాలల ను మూసి వేయడం లేదా నడిపించడం చేయాలని అన్నారు .రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు రానున్న కొత్త రెవిన్యూ చట్టంపై ఈ నెల 23 ,24 తేదీలలో వర్క్ షాప్ లు నిర్వహించాలని ఆదేశించారు.

.పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు అన్నింటిని ఒక కొలిక్కి తీసుకురావాలని, ఎక్కడైనా సందేహాలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఇతర అధికారులు రాష్ట్రస్థాయి నుండి హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు పాల్గొన్న ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**ధర్మారం. ఆగస్టు 20. మన సాక్షి**



దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే దానికి కారణం రాజీవ్ గాంధీ గారే.

భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా .మంగళవారం రోజున ధర్మారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద మరియు వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన . జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారని,దేశం డిజిటల్ రంగంలో నేడుముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమనీ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారని,రక్షణ రంగంలో అత్యాధునిక ఆయుదాలను సమ కూర్చి దేశాభివృద్ధికి దోహదపడ్డారనీ, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు గంగిరెడ్డి తిరుపతిరెడ్డి. కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లింగన్న దేవి జనా ర్ధన్ కాడే నారాయణ కె రాజేష్ పాలకుర్తి రాజేశం గౌడ్. మెడవెని తిరుపతి. కాంసెన్ ఎల్లయ్య బెక్కెం జనార్ధన్. ఎండి అశ్రప్ అలీ. ఎండి బాబా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం తనిఖీ ..! ఏడిఏ నూతన్ కుమార్,

**కంగ్టి, ఆగస్ట్ 20, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి ఏడిఏ నూతన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ లో ఉన్న స్టాక్ ఏ కంపెనీకి సంబంధించిన స్ప్రే మందులు ఉన్నాదో వాటికి పైన ఉన్న వ్యాలిడిటీ డేట్ ను చూశారు. సోయా, పెసరి, మినుములకు ఫార్ములా 4 ఇవ్వాలని సూచించారు. ఇవ్వడం వలన విత్తనాలు సైజును పెంచి అధిక దిగుబడిని ఇస్తుందన్నారు. అనంతరం షాప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవడంతో పాటు రోజు వారీగా రైతుల విక్రయించే మందుల స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలన్నారు. రైతులకు విక్రయించే మందుల వివరాలు కచ్చితంగా నోటీస్ బోర్డ్ షాపు ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో షాప్ డీలర్ తదితరులు ఉన్నారు.

# గంజాయి సేవించిన యువకులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

**నల్లగొండ,ఆగస్టు 20,మన సాక్షి:**

నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో బాగంగా గంజాయి సేవించి పట్టుబడిన 70 మంది యువకులకు వారి తల్లితండ్రుల సమక్షంలో పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. మంగళవారం నల్లగొండ జిల్లాను గంజాయి/ డ్రగ్స్ రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్ లో బాగంగా జిల్లా యస్పీ శరత్ చంద్ర ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నల్గొండ సబ్ డివిజన్ పరిదిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దాదాపు 70 మంది గంజాయి సేవించి పట్టుబడిన యువకులకు వారి తల్లితండ్రుల సమక్షంలో గంజాయి సేవిస్తే ఆరోగ్యం పై పడే ప్రభావం, దాని వల్లనే కలిగే దుష్పరిణామాల, నష్టాల గురించి డాక్టర్ సైకియాట్రిస్ట్ శివ కుమార్ చే జిల్లా పోలీసు కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ యస్పీ మాట్లాడుతూ జిల్లా యస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ లో బాగంగా గంజాయి/ డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా జిల్లా ను ఏర్పాటు చేయుటకు ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని, గాంజా విక్రయించిన,సేవించిన, అక్రమ రవాణా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ గంజాయి యుక్తవయస్సులో సేవించి దానికి అలవాటు పడి మీ యొక్క భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత మాదక ద్రవ్యాల అలవాటు పడకుండా తల్లితండ్రుల పై బాధ్యత ఉందని అన్నారు. ఒక్క సారి గంజాయి/డ్రగ్స్ కి అలవాటు పడితే ఆర్థికంగా,ఆరోగ్యం పై అనేక రకాలుగా ప్రభావం పడుతుందని అన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి విక్రయించిన, రవాణా చేసిన, సేవించినట్లు తెలిస్తే వెంటనే డ్రగ్ కంట్రోల్ నంబర్ 8712670266 సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిసియర్బి డీఎస్పీ సైదా నల్లగొండ 1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,2 టౌన్ సిఐ డానియల్ ఆర్ ఐ సంతోష్,యస్.ఐ లు సైదా బాబు,మానస,మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# సిద్దేశ్వర ఆలయంలో ఉండి చోరీ...!

**కంగ్టి, ఆగస్ట్ 20, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని శివారులోని అతి పురాతనమైన శైవక్షేత్రం, మినీ కాశీగా పేరుగాంచిన శ్రీ సిద్ధేశ్వర ఆలయంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ హుండీ పైభాగం పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నం చేశారని అర్చకులు జై కిషన్ మహరాజ్, శివ స్వామి తెలిపారు. అతి పురాతనమైన పనవాటి లింగం పెకిలించడంతో ఏదైనా అరిష్టం జరుగుతుందో అని గ్రామస్థులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్టాడుతూ.. ఉదయం ఆలయానికి వచ్చి చూడగా ఆలయంలో ఉన్న హుండీ పైభాగం పగలగొట్టి ఉందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ పోలీస్ సిబ్బందితో వచ్చి పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుంటామని తెలిపారు. గతంలో 3,4 సార్లు ఆలయంలో హుండీ చోరీ జరగడంతో గ్రామస్తులు ఇటీవల ఆలయ ఈఓ, పాలక వరానికి సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని చెప్పిన వారం రోజులకే చోరీ యత్నం జరగడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కలకత్తాలో మహిళా డాక్టర్ పై దాడిని నిరసిస్తూ ర్యాలీ

**కోదాడ,ఆగస్టు 20, మన సాక్షి :**




కలకత్తాలో మహిళా డాక్టర్ మేమిత పై జరిగిన దాడికి హత్యాచారానికి నిరసనగా కోదాడ మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో స్థానిక రామాలయం నుండి బస్టాండు ఎదురుగా గల గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో మహిళలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ ప్రదర్శన అశ్రునివాలులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా నూనె సులోచన మాట్లాడు డాక్టర్లు దేవుళ్ళతో సమానమని వైద్యో నారాయణ హరి అన్న పదాన్ని మరచి పోయి ఒక వైద్యురాలు పై సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసి అత్యాచారం చేయడం చాలా విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మమతా బెనర్జీ ఒక మహిళ అయి ఉండి ఒక మహిళా డాక్టర్ ని చంపిన అంతకులకు సపోర్ట్ చేస్తున్న ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి వారం రోజులు అయినా ఇప్పటివరకు దోషుల్ని గుర్తించి అరెస్టు చేయడం గాని శిక్షించడం గాని జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి మానవ మృగాలను నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు జరగడం వలన భవిష్యత్తులో డాక్టర్ చదవడానికి మహిళలు ఎవరు ముందుకు రారని అన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా కేంద్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు ఏర్పరచి దోషులను

ఉరి తీయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత మాజీ కౌన్సిలర్ పాలూరి ఈశ్వరి ,రామ్ శెట్టి కృష్ణవేణి , మాతంగి శైలజ, ఎం దేవి, గురు లక్ష్మి ,ప్రమీల , లక్ష్మి ,శెట్టి శిరీష, రామ్ శెట్టి ప్రమీల ,కోట గురులక్ష్మి, సుంకర సూర్య కళ ,ఖాజాబీ, కళావతి ,సంధ్య, అన్నపూర్ణ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**నల్లగొండ,ఆగస్టు 20,మన సాక్షి:**



భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ రోడ్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశానికి సుస్థిరత పాలన , సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు , మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - మొల్కపట్నంలో ప్రత్యేక వైద్య శిబిరం

**వేములపల్లి,ఆగస్టు 20, మన సాక్షి:**



వానకాలం సీజన్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలను అరికట్టాలని వైద్య ఆరోగ్యశాఖ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్ర ప్రకాష్ అన్నారు. మండలంలోని మొల్కపట్నం ఆరోగ్య ఉప కేంద్రంలో ఇటీవల జ్వరం కేసులు ఎక్కువగా నమోదు కావడంతో గ్రామ ప్రజలు సూచన మేరకు ప్రత్యేక ఆరోగ్య క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 46 మందికి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 12 మంది నుంచి రక్త నమునాలను సేకరించి వీరందరికి డెంగ్యూ ఫీవర్ రాపిడ్ నిర్ధారణ పరీక్షలను చేయడం జరిగిందన్నారు. ఎ ఒక్కరికీ పాజిటివ్ నిర్ధారణ కాలేదని అందరికీ నెగెటివ్ రావడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ముగ్గురికి మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వంచగా నెగెటివ్ ఫలితం వచ్చిందని,31 మందికి ఒళ్ళు నొప్పులు కీళ్ళనొప్పులు తలనొప్పి జలుబు దగ్గు తదితర వ్యాధుల లక్షణాలు కనిపించడంతో అవసరమైన మందులను ఇచ్చి పంపడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో క్షేత్ర పర్యటన నిర్వహించి పరిసరాలను కాలువలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మురుగునీరు పోవడానికి వీలులేకపోవడంతో రహదారులపైనే మురుగు నీరు నిలుస్తున్నదని, దీనితో లార్వాలు వృద్ధిచెంది దోమలు రూపాంతరం చెందుతాయన్నారు. వీటివల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని మురుగునీటి పైన మట్టి పోసిదోమల నివారణకు పాటు పడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత లేకపోవడంతో పారిశుధ్య సన్నగిల్లిందని వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని ప్రజలకు ఆరోగ్యవిద్యను అందించారు. ఈ కార్యక్రమంలో ఏంఎల్ హెచ్ పి అనూష టీబి ఇన్చార్జి సోమాచారి ఏఎన్ఎం సైదమ్మ ,ఆశ కార్యకర్తలు ,దేవమణి దేవకమ్మ ,లక్ష్మి ,తదితరులు, పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ శాఖ అధికారిగా గణేష్

**అర్వపల్లి,ఆగస్టు 20,మన సాక్షి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో పేరు లేని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తే పూర్తి వివరాలు తెలుస్తాయని మండల వ్యవసాయ శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దంట గణేష్ అన్నారు. మంగళవారం రామన్నగూడెం రైతు వేదికలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాగారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు, ఇక్కడ పనిచేసిన మల్లారెడ్డి మద్దిరాలకు బదిలీపై వెళ్లారు, ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తే రైతులకు లాభాలు వస్తాయని అన్నారు, రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు ఉన్నట్లు తెలిపారు. రుణమాఫీ లో పేరు లేని రైతులు ఆధార్ కార్డు పాసుబుక్, బ్యాంక్ అకౌంట్ వివరాలతో తమను సంప్రదిస్తే రైతుల సందేహాలను తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు నేరెళ్ల సత్యం, శోభారాణి పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి.



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఆగస్టు 20, మనసాక్షి :

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అనీ ఆయన ఆశయాలే శిరోధార్యంగా భావించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందడుగు వేస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మాజీ దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఫరుఖ్ నగర్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళి అర్పించారు. ఓవైపు భారీ వర్షం కురుస్తున్నప్పటికీ రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాజీవ్ గాంధీ అమర్హ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ రోగులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..

భారతదేశంలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకులు ఆధ్యులు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అతిపిన్న వయసులోనే భారత ప్రధానిగా చరిత్ర నేతగా రాజీవ్ గాంధీకి పేరు ఉందని అన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడుపుతూ అభివృద్ధి విప్లవాన్ని చేతబూనారని తెలిపారు. ప్రతిపక్షాలకు గొప్ప విలువలు ఇచ్చి రాజకీయాలకు ఒక స్ఫూర్తిగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి సభకు రాకపోతే ఆయన కోసం సమావేశాలను వాయిదా వేసి ప్రతిపక్షానికి పెద్దపీటవేసిన ప్రధానిగా రాజీవ్ గాంధీకి పేరు ఉందని అన్నారు. వాజ్ పెయి ఆరోగ్యం క్షమిస్తే ఆయనకు దగ్గరుండి వైద్య సాయం చేశారని గుర్తు చేశారు. నేడు రాజకీయాలు కలుషితమయ్యాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ నేటి రాజకీయాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. సిద్ధాంతాలకు లో
బడి పని చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. దేశం మేలు కోరి పనిచేసిన ఏకైక నాయకుడని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను
కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంకళ్ళ చెన్నయ్య, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతిరెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ముబారక్ ఖాన్, ప్రవీణ్, మనపాటి ప్రదీప్, లింగారెడ్డి గూడ అశోక్, ఇంజమూరి గోపాల్, ఆమెర్, డాకం మనీష్, నందిగామ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై దరఖాస్తులు స్వీకరించిన అధికారి



రామగిరి ఆగస్టు 20 (మన సాక్షి):

రామగిరి మండలంలో రుణమాఫీ పై మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ దరఖాస్తులు స్వీకరించారు. మంగళవారం రత్నాపూర్, సుందిళ్ళ, ఆదివారం పేట రైతు వేదికలో రుణమాఫీ కాని వారి వివరాలతో కూడిన దరఖాస్తులను రైతులు అందించారు. 98 గ్రీవెన్స్ దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గుడికందుల.అరవింద్, నవీన్, మౌనిక పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న కట్కూరి శంకరయ్య



రామగిరి ఆగస్టు 20 (మన సాక్షి):

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు కట్కూరి శంకరయ్య ప్రస్తుతం సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం, షిరిడి సాయిబాబా ఆలయంలో సేవకునిగా ఉంటున్నాడు. ఈ తరుణంలో రోజువారి దినచర్యలో భాగంగా మంగళవారం సాయిబాబా, రామాలయం నుండి రత్నాపూర్ లోని తన ఇంటికి వెళ్లే క్రమంలో పన్నూరు ప్రధాన చౌరస్తాలో అతనికి ఒక బంగారు
కడియం దొరికింది (దాని విలువ సుమారుగా 80000) దానిని తీసుకుని అతను తన ఇంటికి వెళ్ళాడు. బంగారం పోయిన స్థలంలో బాధితులు సెంటినరీ కాలనీ నివాసులు బాధతో బంగారం పడిపోయిన చోట బంగారం వెతుకుతుండగా అక్కడే ఉన్నటువంటి ముత్తారం మండలానికి చెందిన గుడికందుల విజ్జన్న వారిని పిలిచి పలానా వాళ్లకి మీ బంగారం దొరికింది అని వాళ్ల అడ్రస్ చెప్పాడు. అడ్రస్ తెలుసుకున్న బాధితుల తరుపున వార్త రిపోర్టరు నెరేళ్ల. ప్రదీప్ సహకారంతో వారి ఇంటికి వెళ్లగా ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే తన జేబులో నుంచి బంగారు కడియం వారికి ఇచ్చాడు. దీంతో వారు ఈ రోజుల్లో కూడా ఇలాంటి నిజాయితీపరులు ఉండటాన్ని అభినందిస్తూ చాలా సంతోషం వ్యక్తం చేశారు.


# కార్మికుల వేతనాలు పెంచకపోతే ప్రభుత్వాలపై పోరాటమే



సూర్యాపేట,ఆగస్టు 20,మన సాక్షి:

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ . ప్రభుత్వేతర సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలను సవరించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే దాటవేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ఆరోపించారు. ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా 4. కోడలు తీసుకువచ్చిందని ఆయన ఘాటుగా విమర్శించారు మంగళవారం సూర్యాపేట జిల్లా ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సమావేశం సూర్యాపేట లోని ఏఐటీయూసీ కార్యాలయం కామ్రేడ్ ధర్మ బిక్షం భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4. కోడలు అమలు చేస్తామని ప్రకటించడం ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వత్తాసు పలకడమేనని ఆయన ఆరోపించారు ప్రభుత్వ అనేక సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులకు చెల్లింస్తూన ?3,000 వేతనాన్ని 10,000 కు పెంచాలని రెండవ ఏఎన్ఎం లను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఆశా అంగన్వాడీల శ్రమదోపిడికి గురి అవుతున్నారని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల గారడితో మురిపిస్తున్నాడు ఇలాంటి మాటల గారడి చేసే ముఖ్యమంత్రులను ప్రజా కోర్టులో దోషులుగా నిలిపి ఇంటికి పంపించిన చరిత్రలు అనేకం ఉన్నాయని ఆయన అన్నారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గౌరవ సలహాదారులు శ్యామల అశోక్ ఉపాధ్యక్షులు ఎస్కే లతీఫ్ ఎం శ్యాంసుందర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోతు రాజారాం సహాయ కార్యదర్శులు టి.సుధాకర్ రెడ్డి .జివి రాజు కోశాధికారి సారెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ లో దొంగల స్వైర విహారం.



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఆగస్టు 20, మనసాక్షి :

షాద్ నగర్ పట్టణంలో దొంగలు స్వైర విహారం చేశారు. అసలు ఇక్కడ పోలీస్ పెట్రోలియం ఉండదన్న రీతిలో నడి చౌరస్తాలో ఓ షాపు షట్టర్ ను గడ్డపారలతో పెకిలించి పకడ్బందీగా దొంగతనం చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దాదాపు అనేక షాపుల్లో ఇదే రీతిలో రాత్రికి రాత్రే దొంగలు తెగబడ్డారు. ఇక్కడి పోలీసులకు దొంగలు తామేమిటో నిరూపించుకున్నారు. దొంగలకు సవాల్ విసిరిన ఈ దొంగల స్వైర విహారంతో ఒక్కసారిగా పట్టణంలో భయం అలుముకుంది. పట్టణంలోని నడి చౌరస్తాలో ఉన్న జీ ఆర్ మొబైల్స్ లో దొంగలు షట్టర్ గడ్డపారతో తొలగించి 1,60,000 నగదు తీసుకెళ్లారు, లక్షల రూపాయల విలువచేసే సెల్ ఫోన్లను మాత్రం దొంగలు ముట్టుకోలేదు. చాలా పకడ్బందీగా తెలివిగా ఆలోచించి సెల్ఫోన్లను చోరీ చేయలేదు. అదేవిధంగా నేషనల్ మార్ట్, స్నేహ ఎలక్ట్రికల్స్, కేకే ఎలక్ట్రానిక్స్, వోల్టాస్ షాప్, పరిగి రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ హోల్సేల్ కూల్ డ్రింక్స్ షాపులో 20,000 ఇంకా అనేకచోట్ల నగదును తస్కరించారు. ట్రేడర్స్ లో ఒక కాటన్ సిగరెట్లను దొంగిలించారు. ఈ వరస దొంగతనాలపై పోలీసులకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అయితే క్లూస్ టీం వెంటనే రంగంలోకి దిగింది. చోరీ జరిగిన వ్యాపార సముదాయాలలో ఫింగర్ ప్రింట్స్ ను పోలీసులు సేకరించారు. నలుగురు దొంగలు జిఆర్ మొబైల్స్ లో ప్రవేశించినట్టు సీసీ ఫుటేజీలో లభ్యమయింది. ఇంకా పట్టణంలో ఎక్కడెక్కడ చోరీలు జరిగాయో ఏమిటో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దాదాపు 5 లక్షల రూపాయల నగదు వరకు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. ఓ కారు ఎక్స్ యూవి మహీంద్రా 500లో దర్జాగా వచ్చిన దొంగలు విచ్చలవిడిగా దొంగతనాలు చేశారు.

# ప్రశ్నిస్తే బ్యాంకు చుట్టూ తిప్పుతాం..!

### - రైతులను హడలెత్తిస్తున్న ఏపీజీవీ బ్యాంకు సిబ్బంది

కనగల్,ఆగస్టు 20, మన సాక్షి:



నల్లగొండ జిల్లా కనగల్ మండల కేంద్రంలోని ఏపీజీవీ బ్యాంక్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను హడలెత్తిస్తున్నారు. ప్రభుత్వం మూడు విడతల్లో రైతులకు రుణమాఫీ చేయడంతో బ్యాంకుల వద్దకు రైతులు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలో బ్యాంకు సిబ్బంది సంయమనం కోల్పోయి ప్రవర్తిస్తున్న తీరుతో ఖాతాదారులు, రుణమాఫీ గ్రహీతలు ఇబ్బందులకు గురవుతున్నారు. సాధారణంగా గ్రామీణ ప్రాంతం కావడంతో ఎక్కువమంది రైతులు, ఖాతాదారులు నిరక్షరాస్యులు. బ్యాంకు పాస్ బుక్ తీసుకుని సిబ్బంది దగ్గరికి వెళ్లి ఏదైనా అడిగితే కసురుకుంటూ సమాధానం ఇవ్వడంతో ఖాతాదారులు విస్తుపోతున్నారు. బ్యాంకు సిబ్బంది లోపాలను ప్రశ్నిస్తే కొత్తగా వచ్చిన ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ ప్రశ్నించే వారిపై ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నాడు. ప్రశ్నించే వాళ్లను ఎక్కువ రోజులు బ్యాంకు చుట్టూ తిప్పండి అంటూ కింది సిబ్బందికి హుకుం జారీ చేస్తున్నాడు. బ్యాంకు మేనేజర్ అనే స్థాయిని కోల్పోయి రైతులు, ఖాతాదారులపై అరుస్తుండడంతో ఈ మేనేజర్ మా వద్దంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సొంత ఇంట్లోంచి డబ్బులు ఇచ్చినట్టు బ్యాంకు సిబ్బంది మాట్లాడుతుండడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. జీతాలు తీసుకుంటూ ఖాతాదారులకు సేవ చేయాల్సిన బ్యాంకు సిబ్బంది నిరంకుశంగా సొంత బ్యాంకు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. మొదటి విడత, రెండో విడత రుణమాఫీ అయిన మెజారిటీ రైతులను సైతం కొర్రీలు పెడుతూ ఇప్పటికీ బ్యాంకు చుట్టూ తిప్పుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో స్పష్టమవుతుంది. ఉన్నతాధికారులు స్పందించి అనుభవ లేమితో వ్యవహరిస్తున్న బ్యాంక్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని రైతులు, ఖాతాదారులు కోరుతున్నారు.

# రాజీవ్ వల్లే దేశంలో సాంకేతిక విప్లవం

**ఆయన కృషితోనే ఐటీ,టెలికాం రంగాల అభివృద్ధి**
**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



సూర్యాపేట,ఆగస్టు 20,మన సాక్షి:

దేశంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డలో రాజీవ్ విగ్రహం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారన్నారు. "రాజ్యాంగ సవరణలు తీసుకొచ్చి గ్రామ పంచాయతీలకే సర్వ హక్కులు, అధికారాలు కల్పించారు రాజీవ్ గాంధీ. స్థానిక సంస్థలను బలోపేతం చేశారు. దేశంలో మహిళలకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించారు. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి పేదల చేతిలో అధికారం పెట్టారు" అని అన్నారు. సాంకేతిక విప్లవం తీసుకు వచ్చింది రాజీవ్ గాంధీ అని ఆయన గుర్తు చేశారు. "ఐటీ రంగంలోనే కాదు, టెలికాం రంగంలోనే సమూల మార్పులు తెచ్చి మారుమూల పల్లెలకు చేర్చారు. దేశంలో యువకులకు రాజీవ్ ఒక స్ఫూర్తినిచ్చారు. దేశ సమగ్రత కోసం, సమైక్యత కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం. ఆయన జయంతి సందర్భంగా దేశం కోసం ఆయన చేసిన సేవలను, ప్రాణత్యాగాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. వారి స్ఫూర్తితో మళ్లీ దేశ సమగ్రతను కాపాడేందుకు పునరంకితమవుదాం" అని తెలిపారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాకిలం రాజేశ్వర్ రావు, టి అనురాధ, కక్కిరేణి శ్రీనివాస్, గండూరి రమేష్, వెన్న మధుకర్ రెడ్డి, నరేందర్ నాయుడు, చెంచల శ్రీనివాస్, బాలు గౌడ్, పద్మ, బైరు దుర్గయ్య, శేఖర్, మురళీ తదితరులు పాలుగోన్నారు.

## సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

శాలిగౌరారం,ఆగస్టు 20,మన సాక్షి:

శాలిగౌరారం మండలం ఊట్కూరు, అడ్లూర్, కొత్తపల్లి గ్రామాలకు చెందిన నేరటి సతీష్, కడమంచి చిన్న వెంకన్నలకి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో సీఎంఆర్ఎఫ్ సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు నకిరేకంటి నరేందర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు..ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్,రవి తేజ,వానరాశి నారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పర్సనల్ విభాగాధిపతిగా పదవి బాధ్యతల స్వీకరణ

రామగిరి ఆగస్టు 20 (మన సాక్షి):



ఆర్జీ-3 ఏరియా పర్సనల్ విభాగాధిపతిగా నియమితులైన బి.సుదర్శనం ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకరరావు కి రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. వారు ఇకనుండి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల అధికార ప్రతినిధిగా కూడా కొనసాగనున్నారు. బి.సుదర్శనం ఇంతకు ముందు శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి సూపర్ బజార్ విభాగం డివిజనల్ మేనేజర్ గా పనిచేసి ఆర్జీ-3 ఏరియా పర్సనల్ విభాగానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## హైస్కూల్లో టీచర్లకు ఆత్మీయ వీడ్కోలు

కంగ్టి, ఆగస్ట్ 20, మన సాక్షి :-

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీ కావడంతో మంగళవారం వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో షేవలను అందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి రహీమొద్దీన్, ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి,బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,మహేష్ బండారి, మున్నూరు అంజయ్య, రవి చంద్,నరేందర్,సంతోష్, శంకరయ్య,సాయిరాం, ఆసిఫ్ అలీ,భుజంగం, రాధిక, పుష్పలత, వెంకటలక్ష్మి,లను శాలువాతో,పుష్ప మాలలతో,ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ,చైర్మన్ తటి సావిత్రి,కొమ్ము గంగామణి,పంచాయతీ కార్యదర్శి జ్ఞాన్ దేవ్, కోటగిరి మనోహర్,తటి వీరేషం,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బంది కలుగకుండా డాక్టర్లు వైద్య సేవలు అందించాలి

## ప్రభుత్వ ఆస్పత్రులలో డాక్టర్లు అందుబాటులో ఉండాలి. .కలెక్టర్ బి. సత్యప్రసాద్.

**జగిత్యాల జిల్లా ఆగస్టు20,(మన సాక్షి)**



ప్రజలకు ఇబ్బంది కలుగకుండా డాక్టర్లు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.
మంగళవారం రోజున కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం జి జి హెచ్, యం సి హెచ్ లో ఎంత మంది డాక్టర్లు ఉన్నారు, డిప్యుటేషన్ పై ఎంత మంది డాక్టర్లు ఉన్నారు, వైద్యం చేసే డాక్టర్ల కు బదులుగా వారు సెలవులో ఉన్నప్పుడు మెడికల్ కాలేజీలో ఉన్న ప్రొఫెసర్ లను ఎలా కేటాయిస్తారంటూ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రిలో డాక్టర్లు లేకుండా నర్సులు ఎలా ట్రీట్ మెంట్ ఇస్తారు అని అడిగారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెలవులో వెళ్లిన డాక్టర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాళ్ళకి షిఫ్ట్ ఉన్నాయా, రోస్టర్ ఉందా , మార్నింగ్ షిఫ్ట్ చేసిన వెళ్లిన డాక్టర్ మళ్ళీ వచ్చేది మీకు ఎలా తెలుస్తుంది అని కలెక్టర్ ప్రశ్నించారు. బయోమెట్రిక్ లో వేలిముద్రలు వేస్తే డాక్టర్లు వస్తున్నారా లేదా అని తెలుస్తుందని, ఆబ్సెంట్ లో ఉన్నారా లేదా అబ్స్కాండింగ్ లో ఉన్నారా మొత్తం సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు. వాళ్ళు ఎటువంటి వైద్య సేవలు అందిస్తారని అడిగి తెలుసుకున్నారు. ఎం సి హెచ్ కు సంబంధించి వాట్సాప్ గ్రూప్ ఉందని ఏ రోజు కు సంబంధించి ఆ రోజు డాక్టర్ల షెడ్యూల్ గ్రూప్ లో వస్తుందని దాని ప్రకారం డ్యూటీలో ఉన్నది లేనిది చెక్ చేస్తామని డాక్టర్లు వివరించారు. అదే విధంగా కంటిన్యూ గా ఆబ్సెంట్ వస్తే దాదాపు 6 నెలలుగా సెలవులో ఉంటే వారికి జీతాలు చెల్లిస్తారా అని కలెక్టర్ అడిగారు. లీవ్ అప్లికేషన్ ప్రాసెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇబ్బంది పడకుండా డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ఎలా ఆబ్సెంట్ ని కంట్రోల్ చేయాలి అని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వకుండా అందుబాటులో లేని డాక్టర్లను సస్పెండ్ చేయడం పెద్ద విషయం కాదని తెలిపారు. ఒక వారం రోజులు ఆబ్సెంట్ ఉంటే మెమో ఇచ్చి ఆబ్సెంట్ ఉన్న రోజు జీతం కట్ చేయాలని సూచించారు. అనంతరం ఆసుపత్రికి కావలసిన సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీ అయిన బాలింతలను వార్డుకు తీసుకువెళ్లాలంటే ర్యాంపు మాత్రమే ఉందని లిఫ్ట్ లేదని దానివల్ల ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు తెలిపారు. అలాగే దగ్గరలో ఒక బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు.జి జి హెచ్ లో ఆక్సిజన్ అవసరం ఉందని, ప్రస్తుతం ఆక్సిజన్ లు రిపేర్ లో ఉన్నాయని, మరియు మాతా శిశు హాస్పిటల్ ఆక్సిజన్ ప్లాంట్ సంక్షన్ అయింది, అది ఇన్స్టాలేషన్ ప్రాసెస్ లో ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యం. డి.సమీయొద్దీన్, వైద్యాధికారులు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేడు భారత్ బంద్

**నాగర్జున సాగర్, ఆగస్టు,20, మన సాక్షి :**



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమి లేయర్ కు వ్యతిరేకంగా జాతీయ ఎస్సీ, ఎస్టీ కుల, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు నేడు భరత్ బంద్ నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర నాయకులు నందికొండ మున్సిపాలిటీ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి కోటేశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని, కేంద్ర ప్రభుత్వం కులాల, వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు వర్గీకరణ చేశారని,తదుపరి ఎన్నికలలో నరేంద్ర మోడీకి దళితులు తగిన గుణపాఠం చెబుతారని,వర్గీకరణ తీర్పును అత్యున్నత న్యాయ స్థానం పునః సమీక్ష చేయాలని కోరారు. నేడు జరిగే భారత్ బంద్ లో ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు పాల్గొనాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు , ఆగష్టు 20 మనసాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ అధ్యక్షులు యాట నర్సింహ మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన దివంగత ప్రధాని భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్పూల మానయ్య, బ్లాక్ ఉపాధ్యక్షులు బిచ్య నాయక్, ఖలీల్, ధనుంజయ,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్, బాబా,సురేష్,అలీం,సురేష్, శేఖర్ గౌడ్,శ్రీకాంత్,ఫరీద్, నాజర్,ఫిరోజ్,కాలే మల్లయ్య, యాదయ్య,విజయ్ నాయక్, మహేష్,మల్లేష్,రఫీ, హరీలాల్,చంద్రు,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి,అలీ, పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ సుధాకర్ ఐజి ఆఫీస్ కు ఆటాచ్

**మిర్యాలగూడ,ఆగష్టు 20,మన సాక్షి:**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ వన్ టౌన్ సిఐగా పనిచేస్తున్న దే సుధాకర్ను ఐజి ఆఫీసు కు అటాచ్ చేస్తూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ ఉత్తర్వులు జారీ చేశారు. మిర్యాలగూడలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు అని వచ్చిన ఆరోపణలపై స్పందించిన ఎస్పీ విచారణ తర్వాత ఐజి ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆర్టీజన్ కార్మికులకు ఏ.పి.ఎస్.ఈ.బి. రూల్స్‌తో పదోన్నతి కల్పించాలి.

**నారాయణపేట టౌన్, అగష్టు 20 మన సాక్షి :-**



నారాయణపేట పట్టణం లో మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయం ముందు సి.ఐ.టి.యూ. అద్వర్యంలో ఈ శాఖ లో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఎన్నో ఏళ్లుగా ప్రమోషన్ విషయంలో గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశారని సి.ఐ.టి.యూ. జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి , ఒకే శాఖ లో రెండు జీ.వోలు అమలు పై వారు మండి పడ్డారు. కార్మికుల కు వెన్ను దన్నుగా ఉండాల్సిన యూనియన్ లు ఆర్టిజన్ కార్మికుల పక్షాన లేకపోవటం భాదాకరమన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్త ఆందోళన లో భాగంగా యూనైటేడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, సి.ఐ.టి.యూ.ఆద్వర్యంలో మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కావున ఈ ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని నారాయణపేట ఎస్.ఈ. కార్యాలయం ముందు ప్లాకార్డులు చేతపట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం స్థానిక ఎస్.ఈ. వి.ప్రభాకర్ కు తమ డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యూ. జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి తోపాటు ఆర్టిజన్ లు రమేష్, లక్ష్మీ కాంత్, పి. వెంకటేష్, సురేష్, భాస్కర్, మకుభూల్ , రవి, రమేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలి

**మిర్యాలగూడ ,ఆగస్టు 20, మన సాక్షి :**



వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలని స్థానిక ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మిర్యాలగూడ విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రతి గ్రామాలు, పట్టణంలోని వార్డులు విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు గాని, లో వోల్టేజ్ ఉన్న దగ్గర ట్రాన్స్ఫార్మర్ తెప్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో కరెంట్ షాక్ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా రైతులకు 24 గంటలు విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ రీతిగా ప్రతి ఒక్క అధికారులు సిబ్బంది పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ కంటి పరీక్షలు చేసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 20 మనసాక్షి :-**




విద్యార్థులు కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు కంటి పరీక్షా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలోని ఐదవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటిలో గల దృష్టిలోపాలను నేత్ర పరీక్షల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. కంటి పరీక్షల కార్యక్రమం అమలు జరిపే విషయాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదు నుండి పదవ తరగతి చదివి విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వేణుగోపాల్, డాక్టర్ సాయిరాం, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ మోనేష్, గోవిందరాజు, ఏఎన్ఎం రామేశ్వరి, అత్తాల్మిక్ నాగరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అలంకరణ సేవలో ఆంజనేయ స్వామివారి దర్శనం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 20 మనసాక్షి**



అలంకారాలకు నిలయంగా పేరుగాంచిన ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని ఉపాలయంలో వేంచేసి ఉన్న సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి శ్రావణ మంగళవారం సందర్భంగా పంచామృతలతో అభిషేకం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణా చార్యులుచే విశేష అలంకరణ సేవలో ఆంజనేయస్వామి వారి దర్శనం. శ్రావణమాసంలో మంగళవారం సందర్భంగా సంకటాల తొలగించమని సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి ఆకు పూజ, వడమల సేవ, చందన సేవ తదితర పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని పూజించి సేవించారు అని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, అర్చకులు కొండపాక వేణు గోపాల చార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు పటిష్ట చర్యలు....

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ధర్మారం. ఆగస్టు. 20. మనసా క్షి .**



అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి
ప్రభుత్వ ఆక్రమణల పై ఫిర్యాదులను నేరుగా ఈమెయిల్ లేదా ఫోన్ ద్వారా అందించాలి
ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్
జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
మంగళవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి నిర్వహించారు.
ఈ సందర్భంగా .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, చెరువు శిఖం భూములు మొదలగు ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా సంరక్షించడానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు.
జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువులు, శిఖం భూములు, కుంటలను ఆక్రమణల నుంచి సంరక్షించేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ పని చేస్తుందని, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని ప్రస్తుతం ఏదైనా నిర్మాణాలు జరుగుతూ ఉంటే వాటిని తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.
జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను పూర్తిస్థాయిలో సంరక్షించాల్సిన బాధ్యత మన పై ఉంటుందని , జిల్లాలోని ప్రభుత్వ ఆస్తులలో వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని చెరువులు కుంటలు నీటి వనరుల ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్లను నిర్దేశించి వాటిలో ఎలాంటి నిర్మాణాలు జరక్కుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోషల్ మీడియా , ఇతర మాధ్యమాల ద్వారా ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అక్రమ నిర్మాణాలు ఆక్రమణలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సకాలంలో స్పందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణల పై ఎవరైనా నేరుగా %ఎతీశీజూవఎఱఖజూఖశ్రీశ్రీఅఏ్రఖిఅశ్రీ.ఎ శీఎ% మెయిల్ ఐడీ లేదా ఫోన్ నెంబర్ 9491479020 నందు ఫిర్యాదు నమోదు చేయాలని, వెంటనే అధికారులు స్పందించి సదరు అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తామని కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.చేతన,పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య ,మంథని ఆర్డిఓ, వి.హనీమా నాయక్ ,జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కే.శ్రీనివాస్, సహాయ సంచాలకులు సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థికి స్కూల్ ఫీజు అందజేత

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 20 మనసాక్షి**



మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జే ఎల్ ఎస్ ఎన్ నగర్ కు చెందిన ఎం అక్షయ్ ఒక ప్రైవేట్ స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్నాడు. ఇటీవలే అతని తండ్రి భాస్కర్ హార్ట్ ఎటాక్ తో చనిపోయారు. ఉన్నపలంగా తన తండ్రి చనిపోవడంతో అతనికి స్కూల్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ 19000, మయూరి మెడికల్ వారు 19000, మొత్తం 38000రూ, స్కూల్ ఫీజును వారికి ఆనంద్ బాగ్ లోని మయూరి మెడికల్ షాపులో అందజేశారు. ఈ మేరకు జి ఎన్ వి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక వ్యక్తికి చదువు ఎంతో విలువైనది తల్లిదండ్రులు ఆస్తిపాస్తులు ఇవ్వకున్నా పర్వాలేదు కానీ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని వారు చదువులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో వారిని మా వంతు సహాయం అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ ముదిరాజ్, సంతోష్ రాందాస్ ముదిరాజ్, సంజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.